జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ గురువారం 9 జూలై 2026 సంపుటి : 01 సంచిక :176 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం సూర్యోదయం: 5:32 ।సూర్యాస్తమయం: 6:33 చంద్రోదయం: 1:10 ।చంద్రాస్తమయం: 1:23 తిథి: బహుళ నవమి ఉ. 5:52 వరకు, తదుపరి దశమి రా. 3:56 వరకు, తదుపరి ఏకాదశి నక్షత్రం: అశ్విని ఉ. 11:18 వరకు, తదుపరి భరణి యోగం: సుకర్మ ఉ. 7:27 వరకు, తదుపరి ధృతి ఉ. 4:51 వరకు, తదుపరి శూల కరణం: గరజ ఉ. 5:52 వరకు, తదుపరి వణిజ సా. 4:54 వరకు, తదుపరి భద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

## విద్యార్థుల కష్టానికి విలువే లేదు



- యూజీసీ-నెట్ అక్రమాలపై కేంద్రంపై రాహుల్ ధ్వజం
- యూజీసీ- నెట్ పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ ఆరోపణలు
- లక్షలాది మంది విద్యార్థుల కష్టానికి ఫలితం లేకుండా పోతోందంటూ మండిపడ్డ రాహుల్
- రామాలయం ట్రస్ట్ సభ్యుల ఎంపికలో జరిగిన తప్పునకు మోదీ క్షమాపణ చెప్పాలన్న కాంగ్రెస్??

## తప్పులు సవరించుకున్న ఎన్‌సీఈఆర్‌టీ

- వివాదాస్పద భాగాల తొలగింపు
- దేశ విభజనపై కాంగ్రెస్ వైఖరి వక్రీకరణ?
- వివక్షకు కారణాల్లో ఆర్థిక వెనుకబాటూ జోడింపు!
- కొత్త పుస్తకంలో సంపూర్ణ స్వరాజ్యం డిమాండ్‌కు మరిన్ని వివరాలు జోడింపు

एन सी ई आर टी NCERT

NCERT

National Council Of Educational Research And Training

## కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాలు

మంత్రులు ఎస్.సవిత, డోలా శ్రీ బాలవీరంజనేయ స్వామి

లెదర్ ఉత్పత్తులు కొనుగోలు చేసిన మంత్రులు




**అమరావతి**

కుల వృత్తుదారులకు ఆర్థిక భరోసా కల్పించేలా ఆధునిక పరికరాలను కూటమి ప్రభుత్వం అందజేస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. చర్మకారుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేక దష్టి సారించామని వారు పేర్కొన్నారు. ఎపి సచివాలయంలోని నాల్గవ భవనంలో లిడ్ క్యాప్ లెదర్ షోరూమ్(ఔట్ లెట్)ను మంత్రులు ఇరువురు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మీడియాతో మాట్లాడుతూ లిడ్ క్యాప్ ద్వారా చర్మకారుల అభివద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కషి చేస్తోందని మంత్రి బాల వీరాంజనేయస్వామి తెలిపారు. చర్మకారులకు ఉపాధి కల్పనకు మార్కాపురం జిల్లా యడవల్లి, కష్ణాజిల్లా - మిగతా3లో



## ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా దేశ సాంస్కృతిక వారసత్వపు ఛాయలే

- ప్రధాని నరేంద్ర మోదీ
- వెయ్యేళ్ల పురాతన ప్రంబనన్ ఆలయానికి మోదీ
- త్రిమూర్తుల గుడిలో పూజలు- అద్భుతమంటూ కితాబు
- ఇండోనేసియాలో బిజీ బిజీగా గడుపుతున్న నరేంద్ర మోదీ
- 1000 ఏళ్ల చరిత్ర ఉన్న ప్రంబనన్ ఆలయ సందర్శన

## రూ.100 కోట్లతో హాస్టళ్ల మరమ్మత్తులు



- హాస్టళ్లు, గురుకుల విద్యార్థులకు 10 శాతం డైట్ ఛార్జీల పెంపు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లోని మెరిట్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కేంద్రాలు
- సంక్షేమ శాఖలపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి**

హాస్టళ్లు, గురుకులాల స్కూళ్లను రూ.100 కోట్లతో మరమ్మత్తులు చేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అదేవిధంగా ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాల్లో చదువుతోన్న విద్యార్థులకు చెల్లించే డైట్ ఛార్జీలను 10 శాతం పెంచాలని నిర్ణయించారు. సీఎం చంద్రబాబు బుధవారం రాష్ట్ర సచివాలయంలో సంక్షేమ శాఖలపై మంత్రులు, అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం ఇస్తున్న డైట్ ఛార్జీల్లో 10 శాతం పెంచాలని ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారుఈ సమీక్ష సందర్భంగా - మిగతా3లో

## చంద్రబాబు ముందుచూపుకి నిదర్శనం పట్టిసీమ



- పట్టిసీమ ఒట్టిసీమ అన్న జగన్ ఏం సమాధానం చెబుతారు?
- కృష్ణా డెల్టాకు పట్టిసీమతో ఊపిరి
- సూపర్ ఎల్ నినోను సమర్థంగా ఎదుర్కొంటాం
- పట్టిసీమ, తాడిపూడి ఎత్తిపోతల ద్వారా నీటి విడుదల సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు

**ఏలూరు/తాడిపూడి**

పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యే లోపు గోదావరి వృధా జలాలను కృష్ణ డెల్టాకు తరలించాలన్న ఉన్నతాశయంతో ఏర్పాటు చేసిన పట్టిసీమ ఎత్తిపోతల సత్ఫలితాలు ఇచ్చిందని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. కేవలం రూ. 1300 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన పట్టిసీమ వల్ల వేల కోట్ల రూపాయల పంట పండిందన్నారు. బుధవారం ఏలూరు జిల్లా లో పట్టిసీమ, తూర్పు గోదావరి జిల్లా లో తాడిపూడి ఎత్తిపోతల పథకాలకు మోటార్లు ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. పట్టిసీమ డెలివరీ పాయింట్, తాడిపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు దగ్గర గోదావరికి జలహారతి ఇచ్చిన మంత్రి నిమ్మల రామానాయుడు, పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను, కష్ణాజలాలతో అనుసంధానం చేసి, నదుల అనుసంధానానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. నాడు పట్టిసీమ ఒట్టిసీమ - మిగతా3లో



## మమతా బెనర్జీ పార్టీకి ఈడీ షాక్ రూ.440 కోట్ల నిధులు ఫ్రీజ్

- పార్టీకి చెందిన మూడు బ్యాంకు ఖాతాల్లోని డబ్బులు ఫ్రీజ్
- కేర్‌వెల్ ఏవియేషన్ గ్రూప్‌తో లావాదేవీలపై దర్యాప్తు
- పార్టీ నిధులతో విమానం, హెలికాప్టర్ కొని లీజుకు తీసుకున్నట్లు ఆరోపణలు

## నాన్నా.. మీరే నా స్ఫూర్తి!.. మీ ఆశీస్సులే నా ధైర్యం!!



- వైఎస్సార్‌కు నివాళులర్పించిన మాజీ సీఎం జగన్
- రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ జయంతి వేడుకలు
- ప్రజాసేవ, సంక్షేమ పాలనకు చిరునామాగా నిలిచిన మహానేత వైయస్ఆర్ ఆశయాలు తనకు ఎల్లప్పుడూ మార్గదర్శం



## ఇథనాల్‌తో నాకు రూపాయి లాభం లేదు

- ఇథనాల్‌తో తనకు లాభం లేదన్న గడ్కరీ
- ఇథనాల్ ఉత్పత్తిలో తమ కంపెనీ వాటా కేవలం 0.07 శాతమేనని వెల్లడి
- ఆరోపణలను పూర్తిగా ఖండించిన కేంద్ర మంత్రి
- వాహనాలు దెబ్బతిన్నాయని ఆధారాలు చూపాలని సవాల్
- ఫిర్యాదులు వస్తే విచారణ చేస్తామని హామీ

# క్షేత్రస్థాయిలోనే టీబీ నిర్ధారణ





**హ్యాండ్-హెల్డ్ ఎక్స్-రేతో పరీక్షలు**

**దువ్వూరు, జులై 08 ( ప్రజా జ్యోతి )** టీబీ ముక్త్ భారత్ 2.0 కార్యక్రమంలో భాగంగా, దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో దువ్వూరు మండల కేంద్రంలోని మారుతీ వీధిలో బుధవారం టీబీ నిర్ధారణా శిబిరం నిర్వహించారు. డాక్టర్ సురేషబాబు, డాక్టర్ హేమలతల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో, అత్యాధునిక 'హ్యాండ్-హెల్డ్ ఎక్స్-రే' పోర్టబుల్ పరికరం ద్వారా ప్రజలకు టీబీ పరీక్షలు చేశారు.

**రోగి వద్దకే వైద్య సేవలు:**

ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ "హ్యాండ్-హెల్డ్ ఎక్స్-రే పరికరం చిన్నదిగా, సులభంగా ఎక్కడికైనా తీసుకెళ్లడానికి వీలుగా ఉంటుంది. ఇది మారుమూల ప్రాంతాల్లో ఉన్న రోగులకు మెరుగైన వైద్య సేవలను వేగంగా అందించడానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, క్షేత్రస్థాయిలోనే వ్యాధిని ప్రాథమికంగా గుర్తించి, త్వరితగతిన చికిత్సను ప్రారంభించేందుకు ఈ పరికరం ఒక శక్తివంతమైన ఆయుధంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. దువ్వూరు ఎంజ లో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 104 మందికి ఎక్స్-రే పరీక్షలు పూర్తి చేసినట్లు వారు తెలిపారు.

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:**

రాబోయే రోజుల్లో మండలంలోని పలు గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డాక్టర్స్ వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం జులై 9న జిల్లెల్ల మరియు 10న కానగూడూరు సచివాలయాల్లో శిబిరాలు ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్, ఆరోగ్య పర్యవేక్షకులు వీరాంజనేయులు , ఆరోగ్య సహాయకులు జనార్ధనరావు,రవికుమార్, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి,సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ సురేష్, ఎస్టీఎల్ఎస్ బ్రహ్మారెడ్డి, సీహెచ్వోలు,ఇలవర్సి, పవిత్ర, శ్రావణి,ఏఎన్ఎంలు సుజిలలిత, శ్రీదేవి, వనజ, ఆశా కార్యకర్తలు అరుణ వెంకట లక్ష్మీ, వసుంధర, కెజియ, మాధవి, మరియు అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తప్పులు సవరించుకున్న ఎన్సీఈఆర్టీ

**న్యూఢిల్లీ:** న్యాయవ్యవస్థపై ఆరోపణలతో వివాదాలకెక్కిన జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్సీఈఆర్టీ) ఎట్టకేలకు తన తప్పులను దిద్దుకుంది. తాజాగా విడు దల చేసిన ఎనిమిదవ తరగతి సామాజిక శాస్త్ర పాఠ్యపుస్తకంలో వివాదాస్పద భాగాలను తొలగించింది. కాకపోతే కొత్త పుస్తకంలోనూ కొన్ని సవరణలు చేసింది. దేశ విభజన విషయంలో కాంగ్రెస్ వైఖరిని వక్రీకరించింది. వీర్ సావర్కర్ స్వరాజ్ కోసం డిమాండ్ చేశాడన్న విషయాన్ని జోడించింది. జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్, నాజీ సిద్ధాంతాల ప్రస్తావనను తొలగించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎన్సీఈఆర్టీ "ఎక్స్ప్లోరింగ్ సొసైటీ: ఇండియా అండ్ బియాండ్'పేరుతో విడుదల చేసిన పాఠ్యపుస్తకంపై పెద్ద ఎత్తున దుమారం రేగిన విషయం తెలిసిందే. ఇందులోని ఒక అధ్యాయనంలో న్యాయవ్యవస్థలో అవినీతి, పెండింగ్ కేసుల ప్రస్తావనలు ఉండటం వివాదాస్పదమైంది. సుప్రీంకోర్టు స్వయంగా జోక్యం చేసుకుని పుస్తకాన్ని ఉపసంహరిం చుకోవాలని ఆదేశించింది. ఏ రకంగానూ ఈ వివాదాస్పద పుస్తకం మళ్లీ ముద్రించకుండా ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంపై ఎన్సీఈఆర్టీ కూడా సుప్రీంకోర్టును క్షమాపణలు కోరింది. సుప్రీంకోర్టు పర్యవేక్షణలోనే ఆ పాఠ్యపుస్తకాన్ని సమీక్షించింది. సవరణలతో కూడిన పుస్తకం ఇటీవలే అందుబాటులోకి వచ్చింది.




**చేసిన మార్పులేమిటి?**

స్వాతంత్రోద్యమం, దేశ విభజనకు సంబంధించి ఈ పుస్తకంలో 'ఇండియాస్ లాంగ్‌రోడ్ టు ఇండిపెండెన్స్'పేరుతో ఒక అధ్యాయం ఉంది. అందులో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కూడా దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించినట్లుగా రాశారు. అలాగే స్వాతంత్ర్యం సంపాదించేందుకు దేశ విభజన ఒక్కటే మార్గమన్న విధానాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంచుకోవడం చర్చనీయాంశమని కూడా ఉంది. విభజన సమయంలో భారత ఉపఖండంలో మతహింసలు చెలరేగగా కాంగ్రెస్ అసహాయ స్థితిలో ఉండిపోయిందన్న వ్యాఖ్యను తొలగించారు. హిందూ, ముస్లిం నేతల మధ్య ఉన్న అభిప్రాయభేదాలను తమకు అనుకూలంగా మార్చుకున్న బ్రిటిష్ పాలకులు దేశాన్ని విభజించాలని నిర్ణయించారని, మహాత్మగాంధీ సహా కాంగ్రెస్ నేతలు కూడా విభజనను వ్యతిరేకించారని, కానీ చివరకు ముందుకెళ్లేందుకు అదొక్కటే మార్గమని అంగీకరించారన్న విషయాలను కూడా కొత్త పుస్తకంలో చేర్చలేదు. కొత్త పుస్తకంలో సంపూర్ణ స్వరాజ్యం డిమాండ్‌కు మరిన్ని వివరాలు జోడిస్తూ... 1925లో వీర్ సావర్కర్ కూడా స్వరాజ్ కోసం డిమాండ్ చేసినట్టుగా రాశారు. ఫిబ్రవరిలో ప్రచురితమైన పుస్తకంలో స్వాతంత్ర్యం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ సాయుధ దళాన్ని అభివృద్ధి చేసేందుకు హిట్లర్ సాయం కోరినట్టు ఉంది. అలాగే హిట్లర్ నాజీ భావజాలం, విస్తరణవాదం ఫలితంగానే రెండో ప్రపంచయుద్ధం జరిగిందన్న వివరమూ కొత్త పుస్తకంలో లేకుండా చేశారు. సుభాష్ చంద్రబోస్ బ్రిటిష్ వ్యతిరేక శక్తుల సాయం కోరాడని మాత్రమే ఉంచారు. న్యాయవ్యవస్థకు సంబంధించిన 'ద రోల్ ఆఫ్ జ్యుడిషరీ ఇన్ సొసైటీ'లో వివాదాస్పద అంశాలను తొలగించిన ఎన్సీఈఆర్టీ ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు, ట్రైబ్యునల్స్, ప్రత్యామ్నాయ విభేద పరిష్కార పద్ధతుల సమాచారం జోడించింది.

సమాజంలో వివక్షకు కులం, మతం, జాతి, లింగం, వైకల్యం, లైంగికతవి కారణమవుతున్నాయని ఫిబ్రవరిలో ప్రచురితమైన పుస్తకంలో ఉండగా కొత్తదాంట్లో "ఆర్థిక నేపథ్యం"అనే అంశాన్ని చేర్చారు. 'సిటిజన్‌షిప్: రైట్స్ అండ్ డ్యూటీస్'అన్న అధ్యాయంలో వివక్ష అనేది అనైతికమైంది మాత్రమే కాకుండా చట్టపరంగానూ నిషేధించిందని స్పష్టం చేశారు. ఆర్థికంగా వెనుకబడ్డ కుటుంబాల నుంచి వచ్చిన వారు కూడా వివక్ష ఎదుర్కొనే అవకాశం ఉందని చెప్పారు. ఇటీవల యూజీసీ 2026 సమానత నియమావళి పై జరిగిన చర్చలో ఆర్థిక వెనుకబడిన స్థితి స్పష్టంగా రక్షిత వర్గంగా పేర్కొనలేదన్న విమర్శల మధ్య ఈ మార్పునకు ప్రాధాన్యమేర్పడింది. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రస్తావన పాఠ్యపుస్తకంలో, ఈ పుస్తకం సుప్రీం కోర్టు రిట్ పిటిషన్ (సివిల్) నెం: 1/2026 ద్వారా ఇచ్చిన ఆదేశాల మేరకు మళ్లీ ప్రచురించామని ఎన్సీఈఆర్టీ స్పష్టం చేసింది. కొత్త పుస్తకం తయారీలో పాల్గొన్న రచయితల సంఖ్య 51 నుంచి 48కి తగ్గింది.

# మమతా బెనర్జీ పార్టీకి ఈడీ షాక్: రూ.440 కోట్ల నిధులు ఫ్రీజ్

పశ్చిమ బెంగాల్ అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఆ పార్టీకి చెందిన మూడు బ్యాంకు ఖాతాలను ఈడీ అధికారులు స్తంభింపజేశారు. ఈ ఖాతాల్లో సుమారు రూ.440.42 కోట్ల నిధులు ఉన్నట్లు బుధవారం అధికారులు వెల్లడించారు. ఏవియేషన్ రంగానికి చెందిన 'కేర్‌వెల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్'కు సంబంధించి జరుగుతున్న అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలపై ఈడీ సుదీర్ఘ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా ఢిల్లీ-ఎన్సీఆర్, కోల్‌కతా పరిసర ప్రాంతాల్లోని ఐదు చోట్లో సోదాలు నిర్వహించిన అనంతరం ఈడీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈడీ ప్రాథమిక దర్యాప్తు వివరాలు ప్రకారం, ఏప్రిల్ 2023 నుంచి జూన్ 2026 మధ్య కాలంలో టీఎంసీకి చెందిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఖాతాల నుంచి సుమారు రూ.160 కోట్లను కేర్‌వెల్ ఏవియేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలకు బదిలీ చేశారు. ఆ తర్వాత రూ.82.96 కోట్లను మరో కంపెనీకి మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. ఈ నిధులతో రూ.112 కోట్ల వ్యయంతో ఒక ఎంబ్రేయర్ లీగసీ 600 విమానం, ఒక అగస్టా 109 ఎస్‌పీ హెలికాప్టర్‌ను కొనుగోలు చేసినట్లు తేలింది. వీటిని తిరిగి అధిక ధరకు టీఎంసీకే లీజుకు ఇచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ లావాదేవీల తీరు అత్యంత అనుమానాస్పదంగా ఉందని, అసలు లబ్ధిదారులను గుర్తించకుండా నిధుల మళ్లింపును దాచిపెట్టేందుకే ఈ



వ్యూహాన్ని అనుసరించినట్లు అధికారులు భావిస్తున్నారు. హెలికాప్టర్ కొనుగోలుకు విదేశీ నిధులు ఏమైనా వినియోగించారా అనే కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది. ఇటీవల ఎన్నికల్లో ఎదురైన పరాజయాలతో అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటున్న టీఎంసీకి, ఈ తాజా పరిణామం మరింత ఇబ్బందికరంగా మారింది. ఈ నిధుల మూలాలపై ఆ పార్టీకి చెందిన రెబల్ ఎమ్మెల్యేలు గతంలోనే పశ్చిమ బెంగాల్ పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం.

## ఎరిగేరి గ్రామంలో ఘనంగా దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు



**కౌతాళం జూలై 8 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోని ఎరిగేరి గ్రామంలో బుధవారం రోజున ఎమ్మెల్యే వై బాలనాగి రెడ్డి ఆదేశాలు మేరకు ఎరిగేరి వైసిపి సీనియర్ నాయకులు నీలకంఠ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన ప్రజా సంక్షేమ పాలన రైతులు పేదలు విద్యార్థులు మహిళల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను నాయకులు స్మరించుకున్నారు వైఎస్ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తామని ప్రజా సేవే తమ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్లు రాష్ట్ర జిల్లా గ్రామ మండల అనుబంధం విభాగం అధ్యక్షులు బూత్ కన్వీనర్లు పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## దువ్వూరులో...స్వచ్ఛ పథం కార్యక్రమం




**దువ్వూరు, జులై 08 ( ప్రజా జ్యోతి )** స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి బుధవారం స్వచ్ఛ పథం కార్యక్రమం దువ్వూరు మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల సముదాయం ఆవరణంలో ఎంపీడీఓ సుబ్బా రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛ పథం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను విచ్చలవిడిగా ఎక్కడ వేయరాదని ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతి బుధవారం నిర్వహించే స్వచ్ఛ పథం కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. అదేవిధంగా పారిశుద్ధ కార్మికుల సహకారంతో స్వయంగా శుభ్రపరచి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో సాక్సులు పంపిణీ కార్యక్రమం



**రాయచోటి జూలై 08 ప్రజా జ్యోతి** స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ కొత్తపేట రామాపురం హైస్కూల్ నందు స్కూలు పిల్లలకు ఒక్కొక్కరికి రెండు జతలు సాక్సులు పంపిణీ చేయడం జరిగిందనిఅధ్యక్షులు లయన్ ఎస్ ఆర్ అంజనేయ రెడ్డి తెలియజేశారు. అనంతరం హెడ్మాస్టర్ లయన్ నాగమణి రెడ్డి మరియు దాత శ్యామ్ ప్యారిక్ మాట్లాడుతూ గవర్నమెంట్ స్కూల్లో చదువుకునే పిల్లలు మంచి అదృష్టవంతులని ఇక్కడ అంతా క్వాలిఫై టీచర్స్ ఉంటారని కాబట్టి పిల్లలు బాగా చదువుకొని మంచి అభివృద్ధి లోకి వచ్చి తల్లిదండ్రులకు స్కూల్ ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని కొనియాడారు అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ రాజస్థాన్ వాస్తవాలు శ్యామ్ మార్కెటింగ్ వారి ద్వారా ఈరోజు ఈ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే పిల్లలు చిన్నప్పుడు నుండే మంచి క్రమశిక్షణతో మెలిగి నేటి సమాజంలో జరుగుతున్న పరిస్థితులు అర్థం చేసుకుని జాగ్రత్తగా నేర్చుకోవాల్సిన బాధ్యత చాలా అవసరం ఉన్నదని తెలియజేశారు నేటి సమాజంలో గంజాయి మరియు సెల్ ఫోన్స్ ప్రభావం చాలా ఉన్నదని పిల్లలు అలాంటి వాటికి చాలా దూరంగా ఉండాలని తల్లిదండ్రులు కూడా పిల్లలు ఎప్పుడూ అబ్జర్వేషన్ చేస్తూ ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ మెగా శ్యామ్ లయన్ మిక్కిలినేని ప్రసాద్ నాయుడు లయన్ బి ప్రకాశ్ రెడ్డి ఉపాధ్యాయ బృందము తదితరులు పాల్గొన్నారు



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** ఉండి నియోజకవర్గం లో ఈరోజు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి77 వ జయంతి కార్యక్రమాన్ని ఆకివీడుస్త్రవ మండలం ఆకివీడు టౌన్ లో పివిఎల్ నరసింహారాజు గారి ఆదేశాల మేరకు సేవా కార్యక్రమాలు చేయటం జరిగినది ఈ కార్యక్రమానికి నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణ రాజు ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ ఎస్ ఇ సి మెంబర్ పాతపాట శ్రీనివాసరాజు ఆకివీడు నగర పంచాయతీ చైర్మన్ జామి హైమావతి ఆకివీడు మండల అధ్యక్షులు కటారి సత్యవతి జడ్పిటిసి ఆకివీడు వేగేసిన శ్రీనివాస్ రాజు ఉండి ఎంపీపీ శ్రీహరి నారాయణరాజు జడ్పిటిసి ఉండి రణస్థల మహంకాళి కనకదుర్గ పాలకోడేరు మండల పార్టీ అధ్యక్షులు చెల్లిబోయిన పాపారావు ఉండి మండల పార్టీ అధ్యక్షులు పివిఆర్ కే ఆంజనేయరాజు ఆకివీడు టౌన్ ప్రెసిడెంట్ అంబటి రమేష్ ఆకివీడు మండల పార్టీ అధ్యక్షులు నంద్యాల సీతారామయ్య వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చిన్ని గారు మరియు నియోజకవర్గ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# తాడిగడప క్లస్టర్ -4 లో టీడీపీ క్యాడర్ సమావేశం

- పార్టీ బలోపేతం , ఎస్. ఐ.ఆర్ కార్యక్రమాన్ని సమార్ధవంతమైన అమలుపై దిశానిర్దేశం
- క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి హామీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్
- పాల్గొని దిశానిర్దేశం చేసిన పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ , నాగవంశం వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు, పలు కార్పొరేషన్ ఛైర్మెన్లు
- ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది ప్రతీ అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండాలి
- ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో ప్రతీ అర్హుడు పేరు నమోదు కావడం కీలకం ఎవరూ నిర్లక్ష్యం వహించరాదు : చైర్మెన్ ఎరుబోతు రమణారావు



**పెనమలూరు, ప్రజాజ్యోతి న్యూస్:** పెనమలూరు నియోజకవర్గం లోని తాడిగడప క్లస్టర్ 4 పరిధిలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ ,పెనమలూరు నియోజకవర్గ అబ్జర్వర్ ,రాష్ట్ర నాగవంశం వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు,కృష్ణ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత బలోపేతం, క్షేత్రస్థాయి కార్యాచరణ ప్రణాళిక, పార్టీ శ్రేణుల సమన్వయం, అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్. ఐ .ఆర్ ) కార్యక్రమాన్ని గ్రామ, వార్డు స్థాయిలో సమర్థవంతంగా అమలు చేసే విధానాలపై విస్తృతంగా చర్చించారు.అదేవిధంగా, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు. ఎస్. ఐ .ఆర్ కార్యక్రమాన్ని ప్రతి బూత్ స్థాయిలో విజయవంతంగా అమలు చేయడంతో పాటు, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటరు జాబితా పునాది వంటిదని అన్నారు. ఎస్. ఐ. ఆర్ ప్రక్రియ ద్వారా ప్రతీ అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా ,అనర్హుల పేర్లు తొలగించేలా ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ ఎస్. ఐ.ఆర్ ప్రక్రియలో ప్రతీ అర్హుడైన ఓటరు పేరు నమోదు కావడం అత్యంత కీలకమని అన్నారు. ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా తమ తమ వివరాలను పరిశీలించుకోవాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రక్రియ పూర్తి అయ్యేలా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అండగా నిలిచి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి తుమ్మల రామ్ కుమార్, మన్నె రాజేంద్ర ప్రసాద్, కోడూరు శివనాగ సాయికుమార్, మొక్కపాటి శ్రీధర్, పెట్ట గోపిచంద్, బూత్ లెవెల్ ఏజెంట్స్ భూలక్ష్మి, రమేష్ బాబు, సురేష్, పవన్, విజయలక్ష్మి, నాగుల్ మీరా సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్

- ఘనంగా వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు
- రక్తదాన,వైద్య శిబిరాలు..

ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ






**పాతపట్నం,ప్రజాజ్యోతి న్యూస్:**దివంగత ముఖ్యమంత్రి, ప్రజాహిత పాలనకు చిరునామాగా నిలిచిన డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలు పాతపట్నంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్ , వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం భారీ కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి,ప్రత్యేక వైద్య శిబిరాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా తమ్మినేని సీతారాం మాట్లాడుతూ,వైఎస్సార్ ఒక రాజకీయ పార్టీకి లేదా వర్గానికి పరిమితమైన నాయకుడు కాదని,ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అసలైన జననేత అని కొనియాడారు.తన రాజకీయ జీవితంలో ఎన్టీఆర్, వైఎస్సార్ అనే ఇద్దరు మహానాయకుల ఆశయాలు తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని ఆయన పేర్కొన్నారు.ఎన్టీఆర్ పేదల ఆకలి తీర్చగా, వైఎస్సార్ పేదల చదువు, వైద్యం బాధ్యతను తన భుజాలపై వేసుకుని ప్రజా హృదయ విజేతగా నిలిచారని అభివర్ణించారు.రైతుల సంక్షేమానికి అంకితభావంతో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తొలి రోజే ఉచిత విద్యుత్ ఫైలుపై సంతకం చేసి రైతులకు అండగా నిలిచిన నాయకుడు వైఎస్సార్ అని తెలిపారు. 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చి లక్షలాది కుటుంబాలకు ప్రాణాధారంగా నిలిచారని చెప్పారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యే అవకాశాన్ని కల్పించిన దార్శనికుడు వైఎస్సార్ అని ప్రశంసించారు.నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తూ రికార్డు స్థాయిలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించారని, జలయజ్ఞం ద్వారా రాష్ట్ర వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి పోశారని పేర్కొన్నారు.2003లో చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకుని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని సంక్షేమ పథకాల రూపంలో అమలు చేసిన నాయకుడు వైఎస్సార్ అని తమ్మినేని పేర్కొన్నారు.వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఆయన తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం ప్రజారంజక పాలన అందించిందని అన్నారు.అదే సమయంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు చెప్పుకోదగ్గ ప్రయోజనం చేకూర్చలేదని నిరుద్యోగ సమస్యతో యువత ఇబ్బందులు పడుతుంటే పాలకులు హామీలకే పరిమితమయ్యారని విమర్శించారు.ప్రజా సంక్షేమమే పరమావధిగా జీవించిన మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తమ్మినేని సీతారాం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కృష్ణా డెల్టాకు పట్టిసీమ జీవనాడి జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు

.పోలవరం పూర్తయ్యే వరకు కృష్ణా డెల్టాకు పట్టిసీమే ప్రధాన ఆధారం.

.పట్టిసీమ, తాడిపూడి ఎత్తిపోతల పథకాల ద్వారా కృష్ణా డెల్టాకు నీటి విడుదల ప్రారంభం.





**తాళ్లపూడి, జులై 8, ప్రజాజ్యోతి న్యూస్** పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యే వరకు గోదావరి వరద జలాలను కృష్ణా డెల్టాకు మళ్లించాలనే లక్ష్యంతో నిర్మించిన పట్టిసీమ ఎత్తిపోతల పథకం రాష్ట్ర వ్యవసాయానికి విశేష సేవలు అందిస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పరిమిత వ్యయంతో నిర్మించిన ఈ పథకం ద్వారా వేల కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ ఉత్పత్తికి భరోసా లభించిందన్నారు.బుధవారం ఉదయం ఏలూరు జిల్లా పట్టిసీమ ఎత్తిపోతల పథకం, తూర్పు గోదావరి జిల్లా తాడిపూడి ఎత్తిపోతల పథకాల మోటార్లను ప్రారంభించి కృష్ణా డెల్టాకు నీటిని విడుదల చేశారు. అనంతరం పట్టిసీమ డెలివరీ పాయింట్, తాడిపూడి ఎత్తిపోతల పథకం వద్ద గోదావరికి జలహారతి సమర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,గోదావరి--కృష్ణా నదుల అనుసంధానాని కి శ్రీకారం చుట్టిన పట్టిసీమ పథకం దూరదృష్టితో తీసుకున్న నిర్ణయానికి నిదర్శనమని తెలిపారు. ఇప్పటివరకు పట్టిసీమ ద్వారా 442 టీఎంసీలకు పైగా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలించడం ద్వారా రాష్ట్ర వ్యవసాయానికి గణనీయమైన ప్రయోజనం చేకూరిందన్నారు.మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గతంలో పట్టిసీమ అవసరంపై వ్యక్తం చేసిన అభిప్రాయాలకు భిన్నంగా, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో ఈ పథకం రాష్ట్రానికి ఎంతటి ఉపయోగకరంగా ఉందో స్పష్టంగా కనిపిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల విలువ కాలమే నిరూపిస్తుందని అన్నారు.సూపర్ ఎల్‌నినోను సమర్థంగా ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు సంభావ్య సూపర్ ఎల్‌నినో పరిస్థితులనుఎదుర్కొనేందుకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో పనిచేస్తోందని మంత్రి తెలిపారు. ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకునే దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు. 'జలధార జలహారతి' కార్యక్రమం ద్వారా డ్రైన్లు, కాలువలను చెరువులతో అనుసంధానం చేసి భూగర్భ జలాలను పెంపొందించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటివరకు ఈ కార్యక్రమం 98 రోజులు పూర్తిచేసుకుందని, దీని ఫలితాలు రానున్న కాలంలో స్పష్టంగా కనిపిస్తాయని అన్నారు.భూగర్భ జల మట్టం ఒక మీటరు పెరిగితే సుమారు 99 టీఎంసీల మేర నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారని తెలిపారు. సమర్థ నీటి యాజమాన్యంతో తాగునీటికి తొలి ప్రాధాన్యం, అనంతరం సాగునీటికి ప్రాధాన్యం కల్పించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.గత 70 ఏళ్లలో తొలిసారిగా జూలై ప్రారంభంలోనే గోదావరి ఇన్‌ఫ్లోలు అత్యల్పంగా నమోదవుతున్నాయని ఇరిగేషన్ నిపుణులు పేర్కొంటున్నారని మంత్రి తెలిపారు. ప్రస్తుతం గోదావరికి వస్తున్న నీటిలో రోజుకు సుమారు 8 వేల క్యూసెక్కులను పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు తరలిస్తున్నామని వివరించారు.రైతులు కూడా నీటి పొదుపు పద్ధతులు పాటిస్తూ, అవసరమైన ప్రాంతాల్లో ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేపడుతున్న నీటి సంరక్షణ కార్యక్రమాలకు రైతులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు , ముప్పిడి వెంకటేశ్వరరావు , మద్దిపాటి వెంకట రాజు , ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు,ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి , జాయింట్ కలెక్టర్ అభిషేక్ , రాష్ట్ర సాగు నీటి సంఘాల తరపున ఆళ్ళ గోపాల కృష్ణ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి- డా మాచాని సోమనాథ్



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ దీజ సెల్ ప్రధాన కార్యదర్శి, మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ దీజ సెల్ ప్రధాన కార్యదర్శి,డా మాచాని సోమనాథ్ స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని తమ స్వగృహంలో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యం అని, ప్రస్తుత ఉరుకు, పరుగుల జీవితంలో శారీరక, మానసిక దృఢత్వమే మనిషికి నిజమైన సంపద. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా ప్రశాంతమైన జీవితం గడపడమే మహాభాగ్యం అని అలాంటి భాగ్యాన్ని కొద్దో గొప్పో ప్రజలకు కల్పించాలి అనే సంకల్పంతో ఈనెల 14వ తేదీన మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ తరపున ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ కర్నూలు వారి సహకారంతో అనుభవజ్ఞులైన వైద్య బృందంతో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరం యందు బీపీ, షుగర్, గుండెకు సంబంధించిన ఈసీజీ , 2డి ఏకో మరియు ఊపిరితిత్తులకు సంబంధించి పఫ్ట్ వంటి సుమారు 3 వేల రూపాయల విలువగల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పట్టణంలోని వివిధ వార్డులలోని ప్రజలు, ఎమ్మిగనూరు పరిసర ప్రాంత ప్రజలు అందరూ సద్వినియోగించుకోవాలని అన్నారు.

## మహానేత వైఎస్సార్ ఆశయ సాధనే మన లక్ష్యం: పొన్నాడ సతీష్ కుమార్



**ముమ్మిడివరం, ప్రజాజ్యోతి** ముమ్మిడివరం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైస్సార్సీపీ) కన్వీనర్ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ నేడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైఎస్సార్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని, పేదవాడి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ప్రజా హృదయ విజేత అని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్ వంటి చారిత్రాత్మక పథకాలు లక్షలాది కుటుంబాల్లో వెలుగులు నింపాయని గుర్తుచేశారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా, ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు. మహానేత చూపిన బాటలో నడుస్తూ, ప్రజాక్షేమమే పరమావధిగా వైస్సార్సీపీ శ్రేణులన్నీ కలిసికట్టుగా పనిచేయాలని సతీష్ కుమార్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పితాని బాలకృష్ణ, కాశి బాలముని కుమారి, పెయ్యిల చిట్టీబాబు, కాశి రామకృష్ణ గ్రామ కమిటీ నాయకులు, పార్టీ అనుబంధ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ విరాళాన్ని అందజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్.



**తేది.08/07/2026. ప్రజాజ్యోతిరిపోర్టర్ :-**యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం మండలం లో గల కాగువాడ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ నీలమణి దుర్గ అమ్మవారు గ్రామదేవత ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్.గ్రామదేవత ఉత్సవాల నిర్వహణకు20,000/- వేలు విరాళం అందజేసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాతపట్నం మండలం కాగువాడ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ నీలమణి దుర్గమ్మ ఉత్సవాలకు గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరైన పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.అనంతరం గ్రామదేవత ఉత్సవాల నిర్వహణకు ఆలయ కమిటీ సభ్యులకు ఇరవై వేలు రూపాయలు విరాళాన్ని అందజేసారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి నాయకులు, ప్రజలు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం




**కడప ప్రజాజ్యోతి జూలై 8:** మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా నగర యువజన విభాగం అధ్యక్షుడు గుంటి నాగేంద్ర ఆధ్వర్యంలో కడప నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం పక్కన ఉన్న ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి అమ్జాద్ బాషా, మాజీ మేయర్ సురేష్ బాబు, డాక్టర్ నాగార్జున రెడ్డి, నారపురెడ్డి, వైఎస్సార్సీపీ డాక్టర్స్ వింగ్ అధ్యక్షుడు పలువురు పార్టీ నాయకులు హాజరై వృద్ధులకు అన్నదానం చేసి, మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

# మెలియాపుట్టిలో వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ







## నియోజకవర్గంలో మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరంతో సేవా కార్యక్రమాలు

**మెలియాపుట్టి (ప్రతినిధి):పి. రవికుమార్ రెడ్డిప్రజా జ్యోతి జులై 8 :**దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి 77వ జయంతిని పురస్కరించుకొని మెలియాపుట్టి మండల కేంద్రంలో బుధవారం ఉదయం ఘనంగా నివాళులర్పించారు.వైఎస్సార్సీపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు ఢ నియోజవర్గ వైఎస్సార్సీపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి గారి ఆధ్వర్యంలో ఉదయం 8:00 గంటలకు మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. "జోహార్ వైఎస్సార్" నినాదాలతో కార్యక్రమం ముగిసింది.

### సేవే నివాళి అంటూ మెగా వైద్య శిబిరం


ఈ సందర్భంగా వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా పాతపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత మెగా వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరం నిర్వహించారు. గుండె సంబంధిత వ్యాధుల నిపుణులు, జనరల్ ఫిజీషియన్లు, ఎముకల నిపుణులు, శస్త్ర చికిత్స నిపుణులు మరియు కంటి వైద్య నిపుణులు పాల్గొని గ్రామీణ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రక్తదాన శిబిరంలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు.ప్రజల సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన వైఎస్సార్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని రెడ్డి శాంతి గారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# తోటపల్లిలో ఘనంగా మహానేత వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు

విగ్రహానికి పాలాభిషేకం.. కేక్ కట్ చేసి నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జననేత: ఆకుల వెంకట రామారావు

జనం గుండె చప్పుడు విని సంక్షేమ పాలన అందించిన మహానేత: గౌంగడి వెంకటరామిరెడ్డి








**ఎటపాక, జూలై 8 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం తోటపల్లి గ్రామంలో మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు బుధవారం వైఎస్సార్‌సీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పాలాభిషేకం నిర్వహించి, కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

### వైఎస్సార్ ఆశయాలు చిరస్మరణీయం

ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు మాట్లాడుతూ. మహానేత వైఎస్సార్ పేరు చెప్పగానే ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి చారిత్రాత్మక సంక్షేమ పథకాలు గుర్తుకు వస్తాయని అన్నారు. పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పాలన సాగించిన వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ తనయుడు కూడా ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

### ప్రజల కోసం సాగిన రాజకీయ ప్రస్థానం

గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్ రాజకీయ ప్రస్థానం ప్రజాసేవకు అంకితమైందని అన్నారు. 1978లో పులివెందుల నుంచి మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై, ఆ తర్వాత ఆరు సార్లు ఎమ్మెల్యేగా, నాలుగు సార్లు కడప ఎంపీగా ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని తెలిపారు. 2003లో చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని, 2004లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో అందించిన నాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు.

### భారీగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు చిచ్చడి రామారావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దామెర్ల రేవతి, మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి ఆకులు దయాకర్, మండల యువజన విభాగం అధ్యక్షుడు తోట శశికుమార్‌తో పాటు ముత్తిపోయిన రాము, కాకాని సురేష్, మై సాక్షి రాకేష్, చల్ల మణి, ధారా రమేష్, దుద్దుకూరు వెంకటేశ్వర్లు, అన్నెం జయచంద్రారెడ్డి, సారెడ్డి శ్రీనివాసరెడ్డి, భోగాల వీరారెడ్డి, బోరం ప్రభాకర్, చిలుకూరు నాగయ్య, గద్దల రమణయ్య, గోడపర్తి నాగయ్య, సోడే ప్రసాద్, గజ్జల శ్రీనివాస్, అప్పలరెడ్డి, నాగేశ్వరరావు, భూక్య సుక్కు నాయక్, మేడిపల్లి సాంబయ్య, ఎస్. రామారావు, కే. శేషగిరిరావు, బి. సూరిబాబు, పి. వీరయ్య, మాణికల బాలకృష్ణ యాదవ్, మేడేపల్లి శీను, పేరాల మోహనరావు, బుర్ర రాంబాబు, పునుగుపాటి వెంకటనారాయణ, ఎన్నా పెద్దపండు, వరపర్ల చంటి, గోళ్ళ నరేష్, రాచకొండ నరసింహారావుతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు





## ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ అరటిపండ్లు బిస్కెట్లు పంపిణీ.

**కూనవరం జులై 8 ప్రజాజ్యోతి** కూనవరం మండలంలోని సామాజిక ప్రభుత్వ ఆసుపత్రి (సి హెచ్ సి )లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ అరటి పండ్లు బిస్కెట్ ప్యాకెట్లు సూపర్నెంట్ డాక్టర్ మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీమంతుల వెంకట రమణ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది వారు ప్రవేశపెట్టిన పథకాలు కారణంగా ప్రతి ఇంటిలో ఇంజనీరింగ్ విద్యార్థి ప్రతి ఇంటిలో ఆరోగ్యశ్రీ ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకున్న ప్రతి ఒక్కరు అలాగే రోడ్డు ప్రమాదాలు అత్యవసర పరిస్థితిలో 108 ఇంటి వద్దకే ఆరోగ్యం 104 ఉచితంగా రైతులకు విద్యుత్ రైతులకు రుణమాఫీ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందారు ఆనాడు ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ప్రభుత్వాలు మారుతున్న ఆ పథకాలను ప్రవేశ పెడుతూనే ఉన్నారు ఇంకా ప్రవేశపెడతు ఉంటారు ఆ మహానేత జయంతి సందర్భంగా మనం వారిని గుర్తు చేసుకోవడం కాదు వారు మన గుండెల్లో ఎప్పుడూ గుర్తుంటారు ఈ పథకాల అంతటి మహనీయుడి మరువలేని ఈ ప్రజలకు ఆయన చిరస్మరణీయుడు అని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ నాగరాజు సత్యనారాయణ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి నందికొండ శ్రీనివాసరావు, సీనియర్ జిల్లా నాయకులు షేక్ అహ్మద్ బాషా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇస్మాయిల్, ఏనుపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77 జయంతి సందర్భంగా వైసిపి నాయకులు ఘనంగా నివాళులు..



**ప్రజా జ్యోతి: పల్నాడు,రాజుపాలెం,** మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో ఈరోజు జననేత, పేదల పెన్నిధి, రైతు రుణమాఫీ, ఉచిత విద్య,వంటి పథకాలతో పేదల నాయకుడిగా నిలిచిన డాక్టర్ వైయస్సార్ జయంతి సందర్భంగా మండలంలోని వైసీపీ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల వైసీపీ సీనియర్ నాయకులు మరియు ఎస్సీ యూనియన్ ప్రెసిడెంట్ పొత్తూరి రామకృష్ణ, మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి, భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ఎన్నో ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు భరోసా, వంటి కార్యక్రమాలను ప్రజలకు అందించారని ఆయన ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని ఆయన సేవలను మరొక్కసారి గుర్తు చేసుకుంటూ ఆయనను కొనియాడారు ఈ కార్యక్రమంలో అనుపాలెం మాజీ సర్పంచ్ బండి కోటి నాగిరెడ్డి, అంచుల వారి పాలెం మండల వైసిపిపార్టీ,అధ్యక్షుడు ఏపూరి శ్రీనివాసరావు, బ్రాహ్మణపల్లి బత్తుల సాంబశివరావు, దియా కొండయ్య, జంగం నర సింహ, మర్రి వెంకటప్పయ్య, వాసా ముసలి బ్రదర్స్, జంగం చిన్న నరసింహ,పాల్గొన్నారు.

## నెల్లిపూడి లో ప్రమాద బాధిత కుటుంబానికి తలపంటి బుజ్జి ఆర్థిక సహాయం



**శంఖవరం: జులై 8 (ప్రజాజ్యోతి న్యూస్)** శంఖవరం మండలంలో నెల్లిపూడి గ్రామానికి చెందిన దొండపాటి బుచ్చిబాబు భార్య దొండపాటి మేరీ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న శంఖవరం మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తలపంటి బుజ్జి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. శుక్రవారం నెల్లిపూడి గ్రామంలోని దొండపాటి బుచ్చిబాబు ఇంటికి వెళ్లిన తలపంటి బుజ్జి, కుటుంబ సభ్యులు దొండపాటి అబ్బులు, లావమ్మ, దాసు బాబు, వరలక్ష్మి, రుతమ్మ లను ఓదార్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యంతో పాటు తగిన ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి అన్ని విధాలా జనసేన పార్టీ మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పీర్ల ధర్మరాజు, కోటిపల్లి ప్రసాద్, సిట్టుమూరి కామరాజు, రాసిపల్లి శీను, నొక్కేరబాబు, నొక్కి కొండబాబు, వరి అప్పారావు తో పాటు పలువురు జనసేన సభ్యులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ సేవలు అందిస్తున్న ఎంపీడీవో దేవదాసు మరియు కసాపురం ఎస్ఐ టి.పి.వెంకటస్వామి లకు వైఎస్ఈఎస్ కంప్యూటర్ శిక్షణ డైరెక్టర్ జయన్న ఆత్మీయ సత్కారం



**గుంతకల్లు జూలై 8 (ప్రజా జ్యోతి):** ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యుత్తమ సేవలు అందిస్తున్న గుంతకల్లు ఎంపీడీవో దేవదాసు మరియు కసాపురం రూరల్ స్టేషన్ ఎస్ఐ (సర్కిల్ ఇన్స్పెక్టర్) టి.పి.వెంకటస్వామి లను బుధవారం గుంతకల్లు పట్టణంలో యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న మర్యాద పూర్వకంగా కలిసి వారికి శాలువాలు వేసి సన్మానించా రు. ఎంపీడీవో దేవదాసు మరియు యస్.ఐ. టి.పి. వెంకటస్వామి మాట్లాడుతూ జయన్న గత 19 సంవత్సరా లుగా ఎంతోమంది పేద విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ను అందిస్తూ స్వయం ఉపాధి వైపు అడుగులు వేయిస్తూనే తన వంతు సహాయంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్న సందర్భంగా మా పరంగా ఏదైనా అవసరం ఉంటే మేము కూడా మీ సేవా కార్యక్రమాలలో మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం జయన్న మాట్లాడుతూ మా సొంత మండలం కుందుర్పి లో దేవదాసు ఎంపీడీవో గా మరియు వెంకటస్వామి యస్.ఐ. పనిచేసి బదిలీ మీద గుంతకల్లు కు వచ్చారు. కుందుర్పి మండలం లో కూడా ఉత్తమ అధికారులు గా అందరి మన్ననలు పొందారు. ఎప్పుడూ ఇక్కడ కూడా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యుత్తమ సేవలు అందిస్తు న్న ఇద్దరి అధికారులను నేను కలుసుకొని ఆత్మీయ సత్కారం చేస్తూ హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు.

## వీధి దీపాలకు మరమ్మతులు



**దువ్వూరు, జులై 08 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలో ఎట్టకేలకు వీధిలో అమర్చిన ఎల్ఈడీ లైట్లకు పంచాయితీ కార్యదర్శి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం మరమ్మతులు చేపట్టారు. మరమ్మతులకు గురైన వీధిలైట్లు వేయించారు.ఇంకా ఎక్కడైనా పాడైపోయిన వీధి దీపాలు ఉంటే తమ దృష్టికి తీసుకోరావాలని తెలిపారు.దింతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వైఎస్సార్ ఆశయాలకు ఘన నివాళి.. పొల్లూరులో జయంతి వేడుకలు

-- విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ"



**మోతుగూడెం, జూలై 8 (ప్రజాజ్యోతి):**మోతుగూడెం పంచాయతీ పరిధిలోని పొల్లూరు గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి పేపకాయల శ్రీను ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ శ్రీమతి ఆకేటి సీత జ్యోతి ప్రజ్వలన చేసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పొల్లూరు ఎంపీపీ పాఠశాలలో సుమారు 50 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, బాక్సులను పంపిణీ చేసి వారి విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మడు శివరామకృష్ణ, వేగిరాజా, జంపిన వెంకట్ ఏసు, నాని, పారుపల్లి పార్వతి, మీనా సుజాత, పల్లాల మాదిరెడ్డి, కనకదుర్గ, దుర్గతో పాటు పలువురు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తి, సేవాభావం, సామాజిక బాధ్యతలను ప్రతిబింబించేలా సాగింది.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి: జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎం.డి. మునీమ్



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి జూలై 08** విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా విద్య, విజ్ఞానం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలని జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎం.డి. మునీమ్ అన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రతి నెల జీవశాస్త్ర పాఠ్యాంశాలకు అనుబంధంగా నిర్వహిస్తున్న క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆయన తన తరపున బహుమతులను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరస్వతి మేడం చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సరస్వతి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే కాకుండా, పోటీతత్వాన్ని పెంపొందించి, ఆత్మవిశ్వాసాన్ని అభివృద్ధి చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇర్షాద్, సతీష్, ఖదిరుద్దీన్, రామకృష్ణమరాజు తదితరులు పాల్గొన్నారు.

## పామిడి ఆశ్రమంలో ఘనంగా అనఘాష్టమి వ్రతం..

భక్తులతో కిటకిటలాడిన ఆశ్రమం.. అన్నప్రసాద వితరణ



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి పట్టణంలోని శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రం (ఆశ్రమం)లో బుధవారం శ్రీ అనఘాష్టమి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పరమపూజ్య శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్యానుగ్రహంతో, పూజ్య శ్రీ బాల స్వామీజీ వారి ఆదేశానుసారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో శ్రీ దత్త భక్తులు హాజరయ్యారు. ఉదయం ప్రత్యేక పూజలు, శ్రీ అనఘాష్టమి వ్రతం, మహా మంగళహారతి కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అనఘా వ్రత ప్రత్యేక తోరం (రక్ష)ను అందజేసి, అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. గురుదేవుల ఆశీస్సులు పొందేందుకు భక్తులు విశేషంగా తరలివచ్చారు. వ్రత ప్రధాన సేవాకర్తలుగా శ్రీమతి ఎన్.ఎస్.ఎం. సీతమ్మ, శ్రీ ఎం.హెచ్. లక్ష్మీనారాయణ రెడ్డి, కీ.శే. శ్రీ బండపల్లి రఘునాథ రెడ్డి గారి ధర్మపత్ని శ్రీమతి బండపల్లి రేవతి కుటుంబ సభ్యులు సేవలు అందించారు. ప్రధాన అన్నదాన సేవను శ్రీమతి బండపల్లి రేవతి, వారి కుమారుడు శ్రీ బండపల్లి అనిల్ రెడ్డి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ శ్రీ గురు దత్త సేవా సమితి కార్యవర్గ సభ్యులు, ఆలయ అర్చకులు, సేవాదారులు, దత్త భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వైస్సార్ జయంతి జరిపిన ఒకే ఒక్కడు సూరకాసుల నాగేశ్వరరావు



**శంఖవరం: జులై 8 (ప్రజా జ్యోతి న్యూస్)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని మండల కేంద్రంలో శంకవరం గ్రామంలో ఒక్కరే ఘనంగా నిర్వహించి అందరి దృష్టిని ఆకర్షించారు సూరకాసుల నాగేశ్వరావు పై అపార అభిమానంతో ఆయన ప్రతి సంవత్సరం జయంతి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈసారి కూడా శంఖవరం సెంటర్‌లోచిత్రపటానికి పూలమాలలు వేసి, పేదలకు స్వీట్స్ పంచి నివాళులు అర్పించారు.

**నాగేశ్వరావు మాట్లాడుతూ**

"వైయస్సార్ పేదల కోసం బతికిన దేవుడు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, ఇందిరమ్మ ఇళ్లతో కోట్లాది మంది కడుపు నింపారు. ఆయన ఆశయాలను గుర్తు చేసుకోవడానికి నేను ఒంటరిగా అయినా ఈ వేడుకలు చేస్తాను. పేరు ఎప్పటికీ మా గుండెల్లో ఉంటుంది" అని ఆవేదనగా అన్నారు. ఆయన చూపిన చొరవను చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా అభిమానిగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారని కొనియాడారు.

# టీడీపీ బూత్ స్థాయి బలోపేతానికి కార్యాచరణ

### ప్రతి బూత్‌లో ఓటరు ధృవీకరణ సర్వేను విజయవంతం చేయాలి

### ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి

### యూనిట్ ఇన్‌ఛార్జ్ ఏలూరు వెంకన్న



**ఎటపాక, జూలై 8 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలంలోని నెల్లిపాక గ్రామంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు టీడీపీ యూనిట్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ సూచనలు, మండల పార్టీ అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య పర్యవేక్షణలో యూనిట్ ఇన్‌ఛార్జ్ ఏలూరు వెంకటేశ్వరరావు (వెంకన్న) ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో బూత్ ఇన్‌ఛార్జ్‌లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు. బూత్ స్థాయిలో సమస్యలపై చర్చ సమావేశంలో బూత్ ఇన్‌ఛార్జ్‌లు, గ్రామ కమిటీ అధ్యక్షులు తమ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలను యూనిట్ ఇన్‌ఛార్జ్ ఏలూరు వెంకన్న దృష్టికి తీసుకువచ్చారు. అన్ని సమస్యలను ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వెంకన్న హామీ ఇచ్చారు. ఓటరు ధృవీకరణ సర్వేకు సహకరించాలి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి బూత్ ఇన్‌ఛార్జ్ సంబంధిత బీఎల్ఓ అధికారులతో సమన్వయం చేసుకుని ఓటర్ల సర్వే నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎటపాక మండల సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్డి రామకృష్ణ, బూత్ ఇన్‌ఛార్జ్‌లు రవీంద్రనాథ్ ఠాగూర్, మాచినేని రాజీవ్, గడేసుల నరేష్, బండారుపల్లి నరేష్, పేరాల మోహన్‌రావు, బొల్లా రమేష్, కిలారి ప్రసాద్, బొల్లా శ్రీను, వాసురావు, శంకర్, గుండాల నరేష్, బూత్ కన్వీనర్లు, సీనియర్ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట అండగా ఎచ్చు రవి.. రెండు నిరుపేద కుటుంబాలకు దత్తత, ఆర్థిక సాయం







**కూనవరం, జూలై 8: ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా కూనవరం గ్రామంలో, పి 4 పూర్తి పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గ్రామ శాఖ అధ్యక్షుడు ఎచ్చు రవి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న రెండు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకుని తన వంతు సహాయాన్ని అందించారు. 2022 గోదావరి వరదల్లో ఇల్లు కోల్పోయి తీవ్ర కష్టాల్లో ఉన్న తాళ్లూరి నాగమణి (60), తాళ్లూరి ఉషారాణి, ప్రసాద్ కుటుంబానికి 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, రూ.1,000 నగదు అందజేశారు. కుటుంబంలో ఒంటరిగా జీవిస్తున్న ఉషారాణికి ప్రభుత్వం ద్వారా ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటానని, అలాగే ప్రతి నెలా తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా, కొత్తూరు గ్రామానికి చెందిన బత్తుల కొమరయ్య కుటుంబాన్ని రెండు నెలల క్రితమే దత్తత తీసుకున్న ఎచ్చు రవి, ఈసారి కూడా బియ్యం, నిత్యావసర సరుకులతో పాటు మందుల కోసం రూ.2,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎచ్చు రవి మాట్లాడుతూ, "పార్టీలకు అతీతంగా ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు నా వంతు సహాయం కొనసాగుతుంది. అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత" అని పేర్కొన్నారు.

# డోన్ జర్నలిస్టుల ఏకగ్రీవం ఎన్నిక,





**డోన్ ( ప్రజా జ్యోతి) జూలై 8**నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో బుధవారం జర్నలిస్ట్ కార్యాలయంలో,రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకోబడిన కొత్త కమిటీ సభ్యులు,గౌరవఅధ్యక్షులు విజయ మోహన నాయుడు (సాక్షి ఇంచార్జ్, (విజ్జి), సలహాదారుడు లక్ష్మీనారాయణ (టౌన్ సాక్షి) రిపోర్టర్, అధ్యక్షులుగా వడ్డే నాగరాజు (వార్త ఇంచార్జ్,) సెక్రటరీ సుధాకర్ (విశాలాంధ్ర,), కోశాధికారి కున్నూరు శ్రీనివాసులుయాదవ్ డోన్ ఇంచార్జ్( ప్రజా జ్యోతి,), ఉపాధ్యక్షులుమనిధర్ (ఆంధ్రజ్యోతి), టి సురేష్ జాయింట్ కార్యదర్శి,,వర్కింగ్ కమిటీ సభ్యులుగా రజాక్, రామకృష్ణ ఆచారి, జంగాలరాజు, బాబు, లక్ష్మన్న, బబ్లు మొదలగు వారిని ఎన్నుకున్నారు, కొత్త కమిటీ లో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన వారు,పెద్దలు మాట్లాడుతూ డోన్:జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ముత్యాల శివరామయ్య ఆచారి అన్నారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితి నియోజకవర్గ నూతన కమిటీ ఏర్పాటు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, ఐక్యత కోసం ప్రతి సభ్యుడు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కోశాధికారికున్నూరు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు, ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కమిటీ సూచనల మేరకు నియోజకవర్గంలో సంస్థను మరింత బలోపేతం చేసి, జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ విజయ్, కోశాధికారి జయకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు యాగంటి, రంగన్న గౌడ్, కే శ్రీనివాసులు యాదవ్, పాత్రికేయులు పృథ్వీరాజ్, క్రిష్ణ, అధిక సంఖ్యలో జర్నలిస్టులు హాజరై పాల్గొన్నారు.

# గుంతకల్లు పట్టణంలో రెండు ఇళ్లల్లో చోరీ



**గుంతకల్లు జూలై 8 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని రాజేంద్ర నగర్ లో రెండు ఇల్లల్లో మంగళవారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. వివరాల్లోకి వెళ్ళితే దొనేకల్ గ్రామం నివాసి అయిన వి. నాగరాజు గత ఏడు సంవత్సరల నుంచి గుంతకల్లు పట్టణంలోని రాజేంద్ర నగర్ లో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నాడు గత వారం రోజుల క్రితం ఉరవకొండకు భార్య, భర్త సొంత పని పైన వెళ్లడం జరిగింది. దొంగలు తలుపులకి తాళం వేసిన ఇల్లు లు టార్గెట్గా చేసి నిన్న రాత్రి మైన్ డోర్ కి తాళం పగలగొట్టి లోపలికి చొరబడి బీరువా లో అరతులం బంగారు ఉంగరం, ఆరు తులాలు వెండి కాళ్ల పట్టీలు, నాలుగు తులాలు వెండి దీపాంతులు, 50,000 రూపాయలు నగదు దొంగలించార ని నాగరాజు, భార్య లక్ష్మి రెండవ పట్టణ పోలీసుల వద్ద వాపోయింది. అలాగే ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ సి ఐ) లో ఉద్యోగం చేస్తూ రిటైర్డ్ అయినా జగన్మోహన్ ఇంటికి అదే రోజు మైన్ డోర్ తాళాలు పగలగొట్టి లోపలికి చొరబడి మూడు బీరువాల్లో బట్టలు రిజిస్టర్ పత్రాలు చల్లా చదరం చేసి నాలుగు గ్రాముల చిన్న కమ్మలు, 3500 డబ్బులు దొంగలించారని బాధితులు రెండవ పట్టణ పోలీసులకు తెలిపారు. బాధ్యతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండవ పట్టణ సీఐ ఆ రెండు ఇళ్ళను పరిశీలించి అనంతపురం నుంచి క్లూస్ టీం ను పిలిపించి ఆ రెండు ఇళ్లలో బీరవాళ్లకు మైన్ డోర్ తాళాలకు వేలు ముద్రలు తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ తెలిపారు.

# ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పాలన అందించిన మహానేత వైయస్సార్ ఆయన ఆశయాలను కొనసాగిద్దాం: నైరుతి రెడ్డి





**మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి సందర్భంగా వైకాపా నాయకులు ఘన నివాళి**

**గుంతకల్లు జులై 8 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మరియు సమన్వయకర్త వై. వెంకటరామ రెడ్డి ఆదేశాల మేరకు, అనంతపురం జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని వైఎస్సార్‌సీపీ క్యాంపు కార్యాలయంలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించి, పాతబస్టాండ్ సమీపంలో ఉన్న మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేసి, వారి ఆరోగ్యా న్ని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి మాట్లాడుతూ, మహానేత వైఎస్సార్ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పాలన అందించార ని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోతులూరి లో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు





**శంఖవరం జులై 8 (ప్రజా జ్యోతి న్యూస్)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ప్రత్తిపాడు నియోజకవర్గం పోతులూరి గ్రామంలో మొయ్యటి నారాయణ (నాని) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు తదుపరి మండల ాాజ సెల్ ప్రెసిడెంట్ మోయ్యేటి నారాయణ (నాని) కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు ప్రజలకి స్వీట్స్ పంచారు,ఈ సందర్భంగా ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ, "వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందించారు. పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, అట్టడుగు వర్గాలకు ఇందిరమ్మ గృహాలు నిర్మించడం ఆయన పాలనకు నిదర్శనం" అని అన్నారు.

**మోయ్యేటి నారాయణ (నాని) మాట్లాడుతూ**

"వైయస్సార్ పేదవాడి కోసం బతికిన నాయకుడు. ఆరోగ్యశ్రీ, 108 సేవలు, రైతు రుణమాఫీ లాంటి పథకాలతో కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నింపారు.ఆశయాలను కొనసాగించడమే మనందరి బాధ్యత. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆయన బాటలో సంక్షేమ పాలన అందిస్తాం" అని తెలిపారు.కార్యక్రమంలో సభ్యులు ధర్నాలకోట శీను, ఐజజ సెక్రటరీ దంతం శెట్టి చంద్రశేఖర్, యూత్ నాయకులు పెద్దిరెడ్డి వీరబాబు, పలివెల మోహన్, నాగులాపల్లి వీరబాబు, ఎలుగాబండి బాబ్జి, కాశీపు శ్రీను, ముప్పిడి రమేష్, ముప్పిడి దేవకుమార్, కట్టుమూరి గణపతి, ముప్పిడి బొజ్జయ్య, విపర్తి కుశలయ్య, విపర్తి గానిరాజు, కట్టుమూరి కొండబాబు, ముప్పిడి బాబ్జి, చామంద్రా సురేష్, ముప్పిడి జ్యోతిబాబు, బాండ్లింగ్ పరమానందం, శీలి దుర్గబాబు, చామంద్రా జ్యోగింద్ర, ముప్పిడి పండు తదితరులు పాల్గొన్నారు.

# డా. వై యస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సంధర్బంగా విగ్రహానికి నివాళ్ళు అర్పించిన వైకాపా నాయకులు



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: జులై 08:** శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి: మాజీ ముఖ్యమంత్రి దివంగత డా. వై యస్ రాజశేఖర్ రెడ్డి 77 జయంతి సందర్భంగా వైస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి పెనుకొండ పరిశిలకురాలు చౌళూరు మధుమతి రెడ్డి ఆధ్వర్యంలో హిందూపురం నియోజక వర్గం మిట్టమీద పల్లి నందు వైయస్ ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు అనంతరం వైస్సార్సీపీ కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వంచారు మధుమతి రెడ్డి మాట్లాడుతూ మరపురాని మహానేత మా అందరి పెద్దాయన డా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి రాజకీయ నాయకుడికి ఆదర్శం పేదప్రజలకి అనేక పథకాల ద్వారా మంచి చేసి వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు అటువంటి నాయకుడి బిడ్డ వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా ప్రజల సంక్షేమశీ కోసం అహర్నిశలు పని చేసారు అనేక మార్పులు తీసుకుని వచ్చారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నమ్మ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు బసవనపల్లి సుధాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ రామాంజీ ఎంపీటీసీ కృష్ణ వేణి మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రంగనాథ్ సర్పంచ్ నంజప్ప దేవరాజు మాజీ సర్పంచ్ రాజు సడ్లపల్లి తిమ్మా రెడ్డి సుధాకర్ రెడ్డి బాబు రెడ్డి అజయ్ రెడ్డి నారాయణ రెడ్డి గోపాల్ రెడ్డి మల్లురు సుధాకర్ రెడ్డి నాయుడు లోకేష్ రెడ్డి రమేష్ బాలాజీ తుమకుంట చంద్ర తిమ్మి రెడ్డి బొమ్మన్న శివ గంగాధరప్ప ప్రకాష్ సురేష్ జులప్ప మరియు పెద్దసంఖ్యలో రాము అన్న అభిమానులు మరియు వైయస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో యువకులు పాల్గొన్నారు

## నాఆయుస్సుకూడా నీవేపోసుకొని నిండునూరేళ్లు చల్లగా ఉండాలి!..

**జనసేనపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..**



**వి.ఆర్.పురం,జులై8(ప్రజాజ్యోతి ప్రతినిధి)**నాఆయుస్సు కూడా నీకే నిండునూరేళ్లు సంతోషంగా ఉండాలని,జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, ఎం.పి.డి.వో,స్పెషల్ ఆఫీసర్ ఇమ్మానియేల్, ఉద్దేశించి అన్నారు. బుధవారం, ఎం.పి.డి.వో, కార్యాలయంలో కలిసి, బాగోగులు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించారు.గతనెల గుండెసంబంధిత సమస్యను ఎదుర్కొని, చికిత్స అనంతరం తిరిగి డ్యూటీలో, మళ్లీజాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాసేవే పరమాధిగా భావించి మండలంలో మంచి అధికారిగా అనతికాలంలోనే మంచిపేరు సాధించారని పేర్కొన్నారు.మీ ఆలోచన, మీ కష్టం, ప్రజలకోసం ఆలోశించేతీరు అభినందనీయమని వివరించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాసరావు, జనసేనపార్టీ వీరమహిళ బాగుల ప్రమీలా రాణి,మండల కార్యదర్శి బాగుల అంజన్ రావు,పవన్ కళ్యాణ్, సహాయ కార్యదర్శి మాచర్ల వేణుబాబు, ములకాల కిషోర్,ముంజవు శ్రీరామ్, పరాంకుశ మణికంఠ కెచ్చల పోషి రెడ్డి,కొత్తూరి శేషు,తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వమే గొప్ప రాజకీయ సిద్ధాంతం... బాధలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సేవ: నైరుతి రెడ్డి



**గుంతకల్లు జూలై 8 (ప్రజా జ్యోతి):** పట్టణం మైనార్టీ కాలనీకి చెందిన సలీం ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన, అలాగే మండలంలో నెలగొండ గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ ప్రతాపరెడ్డి తల్లి రుద్రాక్షమ్మ ప్రమాదవశాత్తు ఇంటి వద్ద కింద పడటంతో కాలు ఫ్రాక్చర్ కావడంతో గుంతకల్లు లైఫ్ లైన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా సలీం, రుద్రాక్షమ్మ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించి త్వరగా కోలుకు నేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లని వైద్యులకు సూచించారు. అలాగే కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెబుతూ, "ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలవడం మన బాధ్యత" అని పేర్కొన్నారు. వారు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు ఆమె వెంట రైతు సంఘం నాయకులు బాబు రావు, వైసిపి నాయకులు జయరామి రెడ్డి, బీసీ సెల్ నాయకులు అశోక్ పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ



**ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ .వి ప్రసాద** అన్నవరం గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి, సంక్షేమ సారధి, జన నేత శ్రీ ఎ.ం రాజశేఖర్ రెడ్డి గారి 77వ జయంతి కార్యక్రమం అన్నవరం గ్రామంలో ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రజా నాయకుడు లి యన మల కృష్ణుడు రాష్ట్ర వైసీపీ పంచాయతి వింగ్ సెక్రటరీ కొయ్య మురళీకృష్ణ లి ముఖ్య అతిధి గా విచ్చేసి లిస్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారి చిత్ర పటానికి పూల మాల వేసి, కేక్ కటింగ్ చేసారు.ఈ కార్యక్రమంలో అన్నవరం మాజీ సర్పంచ్ కుమార్ రాజా వైస్సార్సీపీ అన్నవరం టౌన్ ప్రెసిడెంట్ ఆసిన శ్రీనివాస్, అల్లాడ సూరిబాబు, అరిగేలా తాతయ్య దొర, కొల్లు చిన్న బలువు హరిబాబు, సింగంపల్లి రాము, ఏళ్ళ భాస్కర్ రావు, బొబ్బిలి వెంకన్న బాబు నాయుడు, ఈగల రాఘవ, కొండి సతీష్, పసుపులేటి రవి, ఆటో రామకృష్ణ కర్రి దొర, కటకం ఈశ్వర్ రావు, కటకం శివ, దుర్గ ప్రసాద్, టైలర్ రాము, తదితరులు పాల్గొన్నారు,

## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం: వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాదిలింగేశ్వర బాబు



**గుంతకల్లు జులై 8 (ప్రజా జ్యోతి):** ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, ఇంద్రమ్మ ఇల్లు, పావులా వడ్డీ రుణాలు పేదల అభివృద్ధి కోసం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు చిరస్మనీయమని మాజీ ఎమ్మెల్యే దిగంగత ఎన్.గాది లింగప్ప కుమారుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. గాదిలింగేశ్వర బాబు (చిన్న బాబు) అన్నారు. బుధవారం మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి సందర్భంగా పట్టణంలోని వైయస్సార్ విగ్రహానికి గాదిలింగేశ్వర బాబు పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు చాముండి, వై పాప మున్సిపల్ వింగ్ జిల్లా అధ్యక్షులు సుంకప్ప, పట్టణ మైనార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా ముఖ్య నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను 100% పూర్తి చేయడానికి ప్రజలు సహకరించాలి

**: కమిషనర్ హరి ప్రసాద్**



**బేతంచెర్ల, జూలై 8,(ప్రజా జ్యోతి)** బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలో ఓటర్ల ముసాయిదా జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను 100 శాతం పూర్తి చేసేందుకు పట్టణ ప్రజలు సహకరించాలని నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ కోరారు.ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో ఇప్పటివరకు ఎస్ఐఆర్ ప్రక్రియ 63 శాతం పూర్తైందని తెలిపారు. ఈ నెల 14వ తేదీతో గడువు ముగియనున్న నేపథ్యంలో మిగిలిన ప్రక్రియను కూడా సకాలంలో పూర్తి చేసేందుకు ప్రజలు తమ పరిధిలోని బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఓటర్ల జాబితాలో వివరాలు సరిచేసుకోవాల్సిన వారు, కొత్తగా పేర్లు నమోదు చేయించుకోవాల్సిన వారు, మార్పులు లేదా చేర్పులు అవసరమైన వారు గడువు తేదీలోపు సంబంధిత బీఎల్‌వోలను సంప్రదించి ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కమిషనర్ హరి ప్రసాద్ సూచించారు.

## పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జననేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి...వైసీపీ యువ నాయకులు దాట్ల సుబ్బరాజు



**కౌతాళం జూలై 08 ప్రజా జ్యోతి** మహానేత డా" వై.యస్.రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా దాట్ల కృష్ణంరాజు ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి యువ నాయకుడు దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో ఘన నివాళులు రాజశేఖర్ రెడ్డిని ఉద్దేశించి సుబ్బరాజు మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని పాలనకు కేంద్రబిందువుగా మార్చి,రైతు ముఖంలో చిరునవ్వు,పేద కుటుంబంలో ఆశాకిరణం నింపిన మహానేత డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ప్రజల పట్ల చూపిన ప్రేమ,ఇచ్చిన మాటకు కట్టుబడి నిలిచిన నాయకత్వం నేటికీ ఎంతోమందికి స్ఫూర్తి సేవే పరమార్థం,ప్రజలే తన కుటుంబం అనే భావంతో జీవించిన మహానేతను కాలం దూరం చేసినా, ఆయన ఆశయాలను ప్రజల హృదయాల నుంచి ఎవరూ చెరపలేరు.మీ ఆశయాలు మా మార్గదర్శకం మీ సేవలు మా స్ఫూర్తి మీ పేరు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వెలుగుతూ ఉంటుంది అనే మహానేత రాజశేఖర్ రెడ్డి గురించి కొనియాడారు అనంతరం ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గణపతి రాజు,కుమార్ రాజు, డాక్టర్ అప్పులు, ఎంపిటిసి రాజ్యహమ్మద్, ఆనంద్,ఉపేంద్ర గౌడ్, సత్య గౌడ్,రాము, డ్రైవర్ లింగన్న మూలేమాన్ నరసింహులు, ఎన్టీఆర్ నగర్ వీరేష్, సాయిబాబా,మోదిన్ సాబ్,దాట్ల యూత్ తదితరులు పాల్గొన్నారు.

## జనం గుండెచప్పుడు విని సంక్షేమ పాలన అందించిన మహానేత డా" వైయస్ రాజశేఖర్ రెడ్డి... వైసీపీ మండల కన్వీనర్ ప్రహల్లాద ఆచారి



**కౌతాళం,జులై 08 ప్రజా జ్యోతి** ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కౌతాళం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ సృష్టికర్త పేదల గుండెల్లో నిలిచిన చిరస్మరణీయుడు,108,జలయజ్ఞ ప్రదాత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి అని ప్రహ్లాద ఆచారి కొనియాడారు. బుధవారం డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి సందర్భంగా కౌతాళంలోని వైయస్ఆర్ సర్కిల్ నందు మహానీయుడు రాజన్న విగ్రహానికి దేశాయి ప్రహ్లాద ఆచారి పూలమాలలు వేసిన అనంతరం ఆయన పేదలకు,విద్యార్థులకు,రైతులకు కోసం ప్రత్యేకంగా పథకాలు అమలు చేసాడు అని కొనియాడుతూ ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి మాజీ సర్పంచులు పాల్ దినకర్, అవతారం,మాజీ ఉప సర్పంచ్ సక్రి తిక్కయ్య మండల నాయకులు, సత్యప్ప స్వామి, లింగారెడ్డి,పాల్ రెడ్డి, వెంకటరమరాజు,వడ్డే రాము,వై.భీమేష్ రామకృష్ణ,వడ్డే చిన్న ఉసేని,వడ్డే అంజి,సక్రి శ్రీరామ్,సూగరపా ధని,మహమ్మద్,బెస్త నాగరాజు,బెస్త నారాయణ,ఖదర్, అనీఫ్, మాల రఘు, సుమన్,మంగలి రవి మరియు సోషల్ మీడియా ఖాదర్లింగ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రశ్న రావణ్ అలియాస్ జోసెఫ్ వెనుక జగన్ రెడ్డి హస్తం - సమతా సైనిక్ దళ్

సాక్షాదరాలతో నిరూపించడని సమతా సైనిక్ దళ్ సిద్ధం

రాష్ట్రం లో కులమతలా మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఉద్రిక్త పరిస్థితిలు నెల్కొలపడమే వైసీపీ ఎజెండా - రంగయ్య

దళిత క్రైస్తవుల యస్ సి హోదా ఉద్యమానికి సమతా సైనిక్ దళ్ సంపూర్ణ మద్దత్తు - పరమేష్



**ఎమ్మిగనూరు జులై 08 (ప్రజాజ్యోతి ):** దళిత క్రైస్తవుల యస్ సి హోదా ఉద్యమానికి సమతా సైనిక్ దళ్ సంపూర్ణ మద్దత్తు ఉంటుంది అని రంగయ్య పత్రికా ప్రకటన లో తెలిపారు. క్రైస్తవుల యస్ సి హోదా అంశం ఇప్పటిది కాదని 1959 నుండి పోరాటం జరుగుతుంది అని కానీ ప్రస్తుతం ఈ అంశం రాజకీయ ప్రయోజనాలకు వైసీపీ వాడుకోవడం బాధాకరం అని రంగయ్య తెలిపారు.ప్రశ్న రావణ్ వెనుక జగన్ రెడ్డి హస్తం ఉన్నట్టు సాక్షధారాలతో సహా నిరూపించడానికి సమతా సైనిక్ దళ్ సిద్దంగా ఉందని తెలిపారు. ఏలూరు దళిత క్రైస్తవ సభ లో గత వైసీపీ లో పదవులు పొందిన పలువురు దళిత నాయకులు ప్రసంగాలలో ఒక్కరు కూడా దళిత క్రైస్తవ యస్ సి హోదా గురించి మాట్లాడలేదని కూటమి ప్రభుత్వం ని టార్గెట్ చేస్తూ విమర్శించడం హైందవ సనాతనన్ని అసభ్యంగా మాట్లాడటం లో జగన్ రెడ్డి కుట్ర బట్టబయలు అయింది అని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. దేశం లో ఏ రాష్ట్రము లోలేని క్రైస్తవులకు బిసి-సి హోదా ని రాష్ట్రము లో చంద్రబాబు గారు కల్పిస్తున్నారని తెలిపారు. దళిత క్రైస్తవుల ఎస్సీ హోదా అంశంపై కేంద్ర ప్రభుత్వం, న్యాయస్థానాలు మరియు రాజ్యాంగబద్ధ సంస్థలు తీసుకునే నిర్ణయాలు అని కానీ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రకటనలు, అనవసర రాజకీయ ఉద్రిక్తతలు సృష్టించే వైసీపీ ప్రయత్నాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అయన తెలిపారు. దేశంలో దళిత సిక్కులు,బౌద్దులు కేంద్రంతో పోరాడి యస్ సి హోదా తెచ్చుకున్నారని తెలిపారు.గత ప్రభుత్వం లో ప్రతీ సభ కు చేతిలో బైబిల్ తో, నా కుటుంబం క్రైస్తవ కుటుంబం నేను దళితుల మేనమామ అని చెప్పుకుంటూ తిరిగిన జగన్ రెడ్డి గారికి అప్పుడు గుర్తు రాలేదా అని అయన ఏద్దేవా చేశారు.భారత రాజ్యాంగం లో వాక్ స్వతంత్రం కి కూడా పరిధి ఉంటుందని అది దాటితే చట్టం తన పని తాను చేసుకుంటూ వెళ్తుందని రావణ్ కి కూడా అదే జరిగింది అని అయన తెలిపారు.దళిత క్రైస్తవులు రాజకీయాలకోసం కాకుండా కేంద్రం పై పోరాటానికి సిద్ధం అవ్వాలని సమతా సైనిక్ దళ్ సంపూర్ణ మద్దత్తు ఉంటుంది అని పిలుపునిచ్చారు.

## స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా చెన్నూరు

# గ్రామపంచాయతీలో విస్తృత పారిశుధ్య కార్యక్రమం





చెన్నూరు మండలంలోని చెన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా బుధవారం విస్తృత పారిశుధ్య కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని శ్రీ విజయ భాస్కర్, డీఎల్పీఓ, శ్రీ బి. కిరణ్ మోహన్ రావు, ఎంపీడీవో, శ్రీ జగదీష్, పిడిఓ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రెడ్డివారి వీధి, గర్ల్స్ హైస్కూల్ పరిసరాలు మరియు హిందూ స్మశానవాటిక ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు, చెత్త దిబ్బలను పారిశుధ్య సిబ్బంది తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త సేకరణ వ్యవస్థను వినియోగించాలని సూచించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామస్థులు ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని కోరారు.అదేవిధంగా చెన్నూరు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో కూడా స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి, రహదారుల వెంట పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు, చెత్త దిబ్బలను తొలగించి గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం జరిగిందని అధికారులు తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతను నిరంతరం కొనసాగించేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఎంపిడిఓ, చెన్నూరు

## మరపురాని మహానేత వైయస్సార్ జయంతి వేడుకల్లో వైసీపీ నేతలు



చెన్నూరు..... దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో మరపురాని మహానేతగా నిలిచిపోయారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ జి ఎన్ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ లు అన్నారు. ఈరోజు స్థానిక వైసీపీ కార్యాలయంలో వైయస్సార్ జయంతి సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య ప్రదాతగా వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన మహానేతగా నిలిచారని వారు కొనియాడారు. ఎస్సార్ ఆశయ సాధన కోసం మనందరం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు వైయస్సార్ ఆశయ సాధన కోసం మనమంతా వైయస్ జగన్మోహన్ రెడ్డి వెంట నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే చెన్నూరు కొత్త రోడ్డుపై రమాదేవి టవర్స్ వద్ద వైసీపీ నేతలు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాల గురించి పలువురు నేతలు గుర్తు చేశారు. అనంతరం కట్ చేసే అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, దిలీప్ రెడ్డి, తుంగ చంద్ర యాదవ్, దుంప నాగిరెడ్డి, దేవగుడి భాస్కర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, చల్లా వెంకటసుబ్బారెడ్డి, నీలం శ్రీనివాసులు రెడ్డి, పాత కుంట కార్తిక్ రెడ్డి, ఆర్ వి సుబ్బారెడ్డి, రవీంద్రారెడ్డి, మిట్ట మాధవరెడ్డి, ఉమామహేష్ రెడ్డి, కుమార్ రెడ్డి, భాగ్యమ్మ, గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి, చిన్నబాబు, అల్లి శ్రీరామ్మూర్తి, అన్వర్ భాష, అబ్దుల్ రబ్, వారిష్, హస్రత్, తదితరులు పాల్గొన్నారు

## శాశ్వత మరమ్మతులు చేపట్టాలి

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే

బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి



నందవరం జులై 08 (ప్రజాజ్యోతి ):మండల పరిధిలో ని నది కైరవడి గ్రామ సమీపంలోని దెబ్బతిన్న వంకకు శాశ్వత మరమ్మతులు చేపట్టి ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించాలని ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇటీవల ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్-1 ఇన్చార్జ్ కురువ విరేష్ ని పరామర్శించేందుకు వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యంలో నది కైరవడి వంకను ఎమ్మెల్యే పరిశీలించారు. అక్కడ కొనసాగుతున్న తాత్కాలిక మరమ్మతు పనులను పరిశీలించి, కాంట్రాక్టర్తో పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి, తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా అవసరమైన నిధులు మంజూరు చేసి శాశ్వత మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోకుండా వంకను పూర్తిస్థాయిలో పునర్నిర్మించాలని సూచించారు.ఎమ్మెల్యే ఆదేశాల పై స్పందించిన అధికారులు, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధుల మంజూరుకు చర్యలు తీసుకుని, వంకకు శాశ్వత మరమ్మతు పనులు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మండల టీడీపీ అధ్యక్షులు కాసిం వలి,మాజీ సర్పంచ్ విరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జూలై 8** మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కూడలిలో మహానేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి77వ జయంతి వేడుకలు మండల వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోహార్ వైయస్సార్, జగన్మోహన్ రెడ్డి నాయకత్వం , అవినాష్ రెడ్డి ,శెట్టిపల్లి రఘురామిరెడ్డి, నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఆ మహానేత గురించి ఆయన చేసిన మంచి పథకాలు, కార్యక్రమాలు గురించి గుర్తు చేసుకున్నారు. ప్రజల గుండెల్లో బతికే నాయకుడు కి మరణం లేదన్నారు ఆయన ఎల్లప్పుడూ మనతోనే ఉంటారు అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల ఉప అధ్యక్షుడు ఎత్తపు సుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి మైదుకూరు నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు బండి సుబ్బరాజ, వైఎస్ఆర్సిపి మండల యువ నాయకుడు పసుపులేటి వెంకటేష్, మాజీ సర్పంచ్ భూమిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యత్తపు సుదర్శన్ రెడ్డి, మండల వైఎస్ఆర్సిపి నాయకులు బి.ఎస్ నారాయణరెడ్డి, మండలం వైఎస్ఆర్సిపి నాయకులు తిప్పన నాగార్జున నాయుడు, సోమయ్య, చంద్ర ఓబుల్ రెడ్డి, భూమిరెడ్డి రమణారెడ్డి, గంగిరెడ్డిపల్లి కృష్ణారెడ్డి, రామలింగారెడ్డి, రామ మోహన్ రెడ్డి, భూమిరెడ్డి గంగిరెడ్డి, ముత్యాల రామచంద్రారెడ్డి, సిద్ధారెడ్డి ,నరసింహా రెడ్డి, ధర్మిశెట్టి వీర, మల్లికార్జున రెడ్డి మండల ఉప యువ నాయకులు రమ శీను, యువ నాయకులు ప్రభాస్ జగదీష్, చెన్నకేశవరెడ్డి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో గాయపడిన కూరవ వీరేష్ ను పరామర్శించిన ఎమ్మెల్యే బీవీ



**నందవరం జులై 08 (ప్రజాజ్యోతి ):** నది కైరవాడి గ్రామానికి చెందిన టీడీపీ క్లస్టర్ కన్వీనర్ కురువ వీరేష్ ని వారి నివాసంలో పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ.. అవసరమైన వైద్య సహాయంతో పాటు పార్టీ తరఫున,బిమా కార్యకర్తలే నా బలం వారి కష్టసుఖాల్లో అండగా నిలవడమే నాకు ఆనందం వ్యక్తిగతంగా అన్ని విధాలా అండగా ఉంటానని వారి కి భరోసా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కాసిం వలి, మాజీ సర్పంచ్ వీరారెడ్డి, డీలర్ బజారి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బదినేహాల్ గ్రామంలో దివంగత మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు.



**కౌతాళం జూలై 08 ప్రజా జ్యోతి** బదినేహాల్ గ్రామంలో మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి ఆదేశాల మేరకు బి.ఆర్.వీరభద్ర గౌడ ఆధ్వర్యంలో వై ఎస్.రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు సంబరంగా జరుపుకున్నారు.మాజీ యం.పి.టీ.సి సభ్యులు బి.ఉమాకాంత రెడ్డి,మాజీ సర్పంచ్ ప్రసన్న గౌడ,హెచ్.విశ్వనాథ రెడ్డి,మూదుక రెడ్డి ప్రజలు, అభిమానుల మద్య పూల మాల వేసి కేక్ కట్ చేశారు. రాబో తోంది రాజన్న రాజ్యమేనాని,వై.ఎస్ జగన్మోహన్ రెడ్డితోనే ప్రజా పాలన సాధ్యమాన్నారు.వైఎస్సార్ పార్టీ మరియు ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి ప్రభంజనం ఆపడం ఎవరికి సాధ్యం కాదని అభిమానులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, అభిమానులు, లక్ష్మీ కాంత,బాగోడి అవన్న, పెద్ద బసన్న,వై.ఎస్.ఆర్ అనుబంధ గ్రామ కమిటీ సభ్యులు, అత్రి గౌడ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ సి ప్రసాద్



**కాకినాడ జిల్లా ప్రతిపాడు నియోజకవర్గం** అన్నవరంలో శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు, గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీ వరపుల సత్య ప్రభ రాజా విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రారంభోత్సవంలో భాగంగా ఇతర పార్టీ నాయకులు వైసిపి నాయకులు యనమల కృష్ణుడు రాష్ట్ర వైసీపీ పంచాయతీ వింగ్ సెక్రెటరీ కొయ్య మురళీకృష్ణ మరియు తొండంగి మండల ముఖ్య నాయకులు, అన్నవరం టిడిపి నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, భారీ ఎత్తులో ప్రారంభోత్సవానికి విచ్చేసి ఉన్నారు.

# రూ.11 లక్షల విలువైన 22 కిలోల గంజాయి స్వాధీనం..!

**మోతుగూడెం పోలీసుల భారీ విజయం**

**ఒడిశా నుంచి గుంటూరుకు అక్రమ రవాణా.. ఇద్దరు అరెస్ట్ -- స్కూటర్ స్వాధీనం**



**మోతుగూడెం, జూలై 8: ప్రజా జ్యోతి** మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీల్లో పోలీసులు భారీ విజయాన్ని సాధించారు. 22 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు మోతుగూడెం ఎస్.ఐ. అబ్దుల్ నాసిర్ హుస్సేన్ తెలిపారు. నిన్న సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక తనిఖీల సందర్భంగా ఆూా 40 దీశ 6770 నంబర్ గల సుజుకి యాక్సెస్-125 స్కూటర్‌పై అనుమానాస్పదంగా ప్రయాణిస్తున్న ఇద్దరిని తనిఖీ చేయగా, వారి వద్ద 22 కిలోల గంజాయి లభ్యమైంది. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.11 లక్షలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు.అరెస్టైన నిందితులు బొజ్జగాని భాను ప్రకాష్, మాచర్ల వివేక్ బాబు (తాడేపల్లి, గుంటూరు జిల్లా)గా గుర్తించారు. వీరు ఒడిశాలోని పప్పులూరు ప్రాంతం నుంచి తాడేపల్లికి గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు.గంజాయితో పాటు స్కూటర్‌ను కూడా స్వాధీనం చేసుకుని, నిందితులపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్.ఐ. తెలిపారు.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా నిల్వలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేసి పోలీసులకు సహకరించాలని ఎస్.ఐ. అబ్దుల్ నాసిర్ హుస్సేన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గడువులోగా 'ఎస్ఐఆర్' ప్రక్రియను పూర్తి చేయాలి

**బి ఎల్ ఎ లు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని అధికారులకు సహకరించాలి**

**టీడీపీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య**



**హోళగుంద, జూలై 8, ప్రజా జ్యోతి న్యూస్ –** నిర్ణీత గడువులోగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని టీడీపీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య పిలుపునిచ్చారు. బుధవారం హోళగుంద మండల కేంద్రంలోని యూనిట్ పరిధిలో బూత్ లెవెల్ ఏజెంట్ల ముఖ్య సమావేశం మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తిప్పయ్య మాట్లాడుతూ, ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించి కేటాయించిన పనులను ఏజెంట్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియను క్షేత్రస్థాయిలో లోటుపాటల్లేకుండా విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో యూనిట్ పరిధిలోని బూత్ లెవెల్ ఏజెంట్లు, ముఖ్య నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం మూడు సంవత్సరాలు సర్వీస్ పూర్తి అయిన ఉద్యోగులను బదిలీలు చేయాలి: ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్



**గుంతకల్లు జులై 8 (ప్రజా జ్యోతి):** దేవాదాయ శాఖ ధర్మాదాయ శాఖ (ఎండోమెంట్) అన్నీ క్యాడర్లలో 3 సంవత్సరాలు సర్వీసు ఒక ప్రాంతములలో పూర్తి అయిన వారిని ప్రభుత్వ నిబంధనల ప్రకారము అన్ని దేవాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగు లను ఇతర ప్రాంతాల కు క్యాడరును బట్టి జిల్లా వ్యాప్తంగా బదిలీలు చేయాలని ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు టి. వెంకటేష్ మాదిగ అమరావతి లోని దేవాలయ శాఖ కమిషనర్ కార్యాలయంలో వినత పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కొందరు ప్రభుత్వ దేవాదాయ శాఖ ఉద్యోగులు గత ప్రభుత్వం లో రాజకీయ నాయకుల కొరకు నిబంధన లకు విరుద్ధంగా విధులు నిర్వహించారు. ముఖ్యంగా అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజక వర్గం లోని మండలాల పరిధిలోని అధికారులు వారు పుట్టి పెరిగి చదువుకొని ఇక్కడే ఉద్యోగా లు చేస్తుండడం వలన స్థానిక పరిచయాలు, అవసరాలు, కులమత బంధుత్వముతో పరిచయాలతో తీవ్ర అవినీతి కి పాల్పడ్డారు. ముఖ్యంగా కొందరు అక్రమాల వలన ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం కలగడమే కాక ప్రభుత్వాలకు చెడ్డ పేరు తేవడం జరిగింది. ముఖ్యంగా గుంతకల్లు నియోజకవర్గం లోని కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థా నములో పనిచేస్తున్న ఉద్యో గులను బదిలి చేయాలి, అలాగే ఇదే దేవస్థానములో ఎ.సి.బి కేసులో నమోదై నేరా రోపణలు ఎదుర్కొంటున ఉద్యోగులు తిరిగి ఇదే కసాపు రం శ్రీ నెట్టికంటయ్య ఆంజనే య స్వామి దేవస్థానములో విధులు నిర్వహిస్తున్నారు. అలాగే గ్రామ మండల, జిల్లా స్థానికులైనందున వీరు నిబం దనలకు నిరుద్ధంగా ఇతర వేరే వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ నిర్వహిస్తూ, దేవాలయానికి, ప్రభుత్వానికి చెడు పేరు తెస్తున్నారు. బదిలీ పైవెళ్ళి మరలా తిరిగి ఇదే దేవాలయ ములో అడ్డదారులలో పోస్టిం గు ఆర్డర్స్ తెచ్చుకొని తమ విధులను నిర్వహిస్తు గత సంవత్సరము హుండీలో డబ్బులను దొంగతనం చేస్తూ సి.సి. కెమెరాలలో పట్టుపడ డం జరిగినది. అలాగే రెగ్యులర్ ఈ.వో లేక పోవడం కూడా ఒక కారణం. పై కారణా లన్నింటి వలన దేవాలయము హిందూ ధార్మిక వ్యవస్థ అనేక సార్లు ఆరోపణలు ఎదుర్కుం టూ అవమానానికి గురౌతున్న ది. కావున అర్హత ఉన్న ప్రతి దేవాలయంలోని ఉద్యోగస్తు లను ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులైన పూజార్లను, అర్చకులను కూడా బదిలీలు చేసి హిందూ ధార్మిక వ్యవస్థ ను కాపాడాలని, అక్రమాలకు పాల్పడిన వారి మీద చర్యలు తీసుకోవాలని యం .ఆర్.పి. యస్. తరపున ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

# ఘనంగా వైఎస్సార్ 77 వ జయంతివేడుకలు!..

**వై.ఎస్.ఆర్.సి.పి,మండల కమిటీ!..**





**వి.ఆర్.పురం,జులై8(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీముఖ్యమంత్రి దివంగత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి,77వ జయంతి వేడుకలను రేఖపల్లి కూడలి గల వైఎస్సార్ విగ్రహంవద్ద ఘనంగా నిర్వహించామని మండల కమిటీ తెలిపింది.బుధవారం, దివంగత ముఖ్యమంత్రి, రాజశేఖర్ రెడ్డి, విగ్రహానికి పూల మాలలువేసి కేక్ కట్ చేసి,స్వీట్లు పంచుకున్నారు.రేఖపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ నందు గర్భిణీలకు, బాలింతలకు,రోగులకు పండ్లు, బ్రెడ్లు, పంచి పెట్టారు. ఈ సందర్భంగా జిల్లాఅధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, (బాలు) మాట్లాడుతూ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి, భౌతికంగా ప్రజల మధ్య లేకపోయినా ఆయన ముఖ్యమంత్రిగా వున్నప్పుడు పేదబడుగు బలహీన వర్గాల శ్రేయస్సుకోసం వారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ఈయొక్క జన్మదిన వేడుకలను ఆంధ్ర రాష్ట్ర ప్రజలతో పాటు వైస్సార్సీపీ శ్రేణులు నాయకులు ఒక పండగ వాతావరణంలో జరుపుకోవడం జరుగుతుందన్నారు.వై.ఎస్,ఆర్, లేనిలోటు ఎవరుతీర్చలేరని ఆయన ఆశయాలు కనుగుణంగా వారి తనయుడు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్సిపి రాష్ట్రఅధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, అడుగులు వేస్తున్నారని దానిలో భాగంగానే గత ప్రభుత్వ హయాంలో నవరత్నాలు పేరుతో ప్రజలకుఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి, ప్రజలకు అందించి ప్రజల మన్ననులు పొందాడని,గాంధీజీ కన్నాకలలు సాకారం అయ్యేలా పరిపాలన అందించారాని కొనియాడారు.ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకుఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని రానున్న రోజుల్లో ప్రజలే తగినబుద్ధి చెబుతారని,2029 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని వారన్నారు ఈకార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ పోడియం గోపాలరావు,రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య,వైస్ మండల ప్రెసిడెంట్ వడ్డానపు రాజారావు, మండల నాయకులు కాపారపు ఉమామహేశ్వరరావు,యూత్ మండల ప్రెసిడెంట్ కడుపు బాలు,మండల నాయకులు మోడెం నరేష్,రాజుపేట మాజీ ఉప సర్పంచ్ ముంజుపు రాము, మాచర్ల వెంగళ రావు,సోడి చిరంజీవి కార్యకర్తలు మడకం కన్నారావు,కొట్టి కన్నం రాజులు,ముత్యాల సుమన్, కడుపు సాయి,గణిత్రి రామకృష్ణ, మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మరపురాని మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి

- లక్షలాది గుండెల్లో ఆయన స్థానం చిరస్మరణీయం
- పొందూరు లో ఘనంగా వైఎస్సార్ 77 వ జయంతి వేడుకలు
- ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆదర్శదాయకం
- వైఎస్సార్ ఆశయాలు ప్రతీ ఒక్కరికీ మార్గదర్శకం
- తండ్రికి తగ్గ తనయుడిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి
- అధికారం ఉన్నా లేకపోయినా ప్రజా సంక్షేమమే అతని లక్ష్యం
- గత ఐదేళ్లలో సంక్షేమం , అభివృద్ధి రెండు కళ్ళుగా సుపరిపాలన అందించిన ఘనత అతనిది
- ప్రస్తుత కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించింది
- రాక్షక పాలనకు ప్రజలే త్వరలో బుద్ధి చెప్తారు
- వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్) దుంపల రామారావు







**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సంక్షేమం చెరగని సంతకంగా నిలిచిందని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్) వైసిపి రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్వర్గీయ దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ 77 వ జయంతి వేడుకలను వైఎస్సార్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దుంపల రామారావు మాట్లాడుతూ ప్రతి పేదవాడి కన్నీళ్ల అర్థం గ్రహించి అందుకు అనుగుణమైన పథకాలతో వాళ్ల బాధలన్నీ తీర్చిన కల్పవల్లి గా వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిలిచారని కొనియాడారు. డాక్టర్ కోర్సు చదివి చుట్టుపక్కల ప్రాంతాల అందరి చేత రూపాయి డాక్టర్ గాగౌరవించబడ్డారన్నారు.ప్రజలకు ఆయన అను నిత్యం సేవచేస్తూ వారి అభిమానాన్ని పొందాలన్న తపనతో, లక్ష్యంతో డాక్టర్ వృత్తి నుండి రాజకీయ రంగంలోకి అడుగిడి ఎన్నెన్నో కష్టాల్ని, ఆటుపోట్లను వెన్నుపోట్లను ఎదుర్కొన్నారన్నారు. పేదలన్నా, రైతులన్నా ఆయనకెందుకో ఎనలేని ప్రేమ ఉండేదన్నారు. ప్రాజెక్టులు నిర్మించాలని, రైతులకు సాగునీరు అందించాలనే అభిలాష ఉండేదన్నారు. అదే రాజశేఖర్ రెడ్డికి అధికారాన్ని కట్ట బెట్టిందన్నారు. వైయస్సార్ పాదయాత్ర ప్రజల హృదయాలకు దగ్గర చేసిందన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి, ఇచ్చిన హామీని ప్రమాణ స్వీకార సభలోనే ఉచిత విద్యుత్ ఫైల్ పై సంతకం పెట్టి కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారన్నారు.రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసి రైతుల జీవితాల్లో ఆనందాన్ని కురిపించారన్నారు.ఆయన నెరవేర్చిన మరో కష్టమైన హామీ రైతు రుణమాఫీ.కేంద్రాన్ని బలవంతంగా ఒప్పించి దాన్ని రాష్ట్రాల్లో అమలు చేసిన ఘనుడు రాజశేఖరరెడ్డి అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ తనకు రెండు కళ్లుగా భావించి రెంటికీ సమ ప్రాధాన్యతనిచ్చి 2004 నుంచి 2009 వరకు రాష్ట్రాన్ని స్వర్ణయుగంగా తీర్చిదిద్దారన్నారు .ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ, 108, 104 అంబులెన్సులు, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, ఉచిత విద్యుత్, రాయల సీమకు కృష్ణాజలాలు, పోలవరం ప్రాజెక్టుకు అంకురార్పణ, రచ్చబండ మొదలగునవి దిగంగత సీఎంను చరిత్రలో నిలిచేలా చేశాయన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి పేదవాడు కూడా ధైర్యంగా పెద్దపెద్ద కార్పొరేట్ హాస్పిటల్స్ లోకి అడుగుపెట్టి వైద్యం చేసుకునే భాగ్యాన్ని కలిగించారన్నారు దీనివల్ల ప్రతి పేదవాడి హృదయంలోనూ రాజశేఖర్ రెడ్డి ఒక ఆరని జ్యోతిలా మిగిలిపోయారన్నారు.పేదల్ని ఆదుకోవడంలో ఆయన మహా చక్రవర్తి అని కొనియాడారు.ఆయన ప్రవేశపెట్టిన ఫీజురీయింబర్స్ మెంట్ పథకం విలువ వెలకట్టలేనిదన్నారు. నేటి తరం రాజకీయ నాయకులందరికీ ఆదర్శం,ఆచరణీయం అన్నారు.ప్రజల అవసరాలను తీర్చడమే సరైన పరిపాలనగా భావించి దాన్ని అక్షరాలా వైఎస్సార్ రుజువు చేశారన్నారు. తండ్రి బాటలోనే తనయుడు నాటి ముఖ్యమంత్రి ,వైఎస్సార్సీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు సాగుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు గా రాష్ట్ర ప్రజలకు గత ఐదేళల్లో సుపరిపాలన అందించార న్నారు. ప్రస్తుత టిడిపి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. అధికారం చేపట్టి రెండు నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో పూర్తిస్థాయిలో విఫలమయిందని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎటువంటి సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో పెట్టకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఆమదాలవలస నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు.రాజకీయ కక్ష సాధింపులు పక్కన పెట్టీ అభివృద్ధి ,సంక్షేమం పై దృష్టి సారించాలని ఆయన హితువు పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లోలుగు కాంతారావు ,పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు ,వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతాడ సత్యప్రసాద్ ,మజ్జి గోపాల కృష్ణ బొడ్డేపల్లి గంగాధర రావు , తమ్మినేని వాసుదేవ రావు బాడాన వెంకట కృష్ణ , కిలాన సూర్యారావు ,మండల మహిళా అధ్యక్షురాలు కూన రమణమ్మ , ఎంపీటీసీ పద్మావతి తవిటిరెడ్డి , గోవింద రావు , వండాన సూరపు నాయుడు ,అల్లంశెట్టి గిరి మాజీ సర్పంచ్ కంబాపు సూర్యారావు ,గుడ్ల మోహన్ ,బొడ్డేపల్లి లక్ష్మీ నారాయణ ,కూన రాజారావు , ఇప్పిలి రామారావు,పొన్నాడ సత్యం తదితరులు పాల్గొన్నారు

# పోలవరం నిర్వాసితులకు న్యాయంచేయాలి!.. గిరిజన, గిరిజనేతరులకు అన్యాయంచేయాలని చూస్తే ఊరుకోం!..

**నిర్వాసితుల తరుపున పోరాటానికి సిద్ధం!..**

**వై.ఎస్.ఆర్ ర్సీపీ,రాష్ట్ర నాయకులు!..**

**మాచర్ల గంగయ్య!..**



**వి.ఆర్.పురం,జూలై8(ప్రజాజ్యోతి ప్రతినిధి)**పోలవరం నిర్వాసితులకు అన్యాయం చేయాలని చూస్తే,నిర్వాసితుల తరుపున పోరాటానికి సిద్ధంమౌతామని,రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, వివరించారు. బుధవారం మాజీ మండల కన్వీనర్,మాజీ సర్పంచ్ పోడియం గోపాలరావు, అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈసమావేశంలో రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం పోలవరం నిర్వాసితులకు అన్యాయం చేయాలని చూస్తుందని, దానిలో భాగంగానే ముంపులో గుర్తించిన గ్రామాలకు నేటికీపోలవరం నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందించలేదని, ఆరోపించారు. ఆర్"అండ్"ఆర్ కాలనీ స్థలాలు కూడా నేటికీ పూర్తిస్థాయిలో డిసైడ్ చేయలేదని,ఆర్"అండ్"ఆర్ గ్రామసభలు నిర్వహించకుండాఆర్డఆర్ లో ఎవరుఅర్హులు ఎవరుఅనర్హులో పూర్తి స్థాయిలో లిస్టులు ప్రచురించకుండా గిరిజనేతరులకు వన్ టైం సెటిల్మెంట్ చేయడం ఎంతవరకు కరెక్ట్ ని,ఆయన ప్రశ్నించారు.వి.ఆర్.పురం, మండలంలో ఆర్ ఆర్,అర్హుల జాబితాలో పెండింగ్ లో ఉన్న సెకండ్ లిస్టు,థర్డ్ లిస్టు,లను గ్రామ సభలుపెట్టి వెంటనేలిస్టులను చదివి వినిపించాలని, ప్రభుత్వ అధికారులను కోరారు. అంతేకాకుండా,ఆర్డఆర్, కాలనీలకు సంబంధించిన స్థలం సేకరణలో జాప్యం జరుగుతుందని గతంలో నిర్వాసితులు స్థలాలు చూసుకుని పంచాయతీ తీర్మానాలు ఇచ్చారని కానీ ఇప్పుడు అక్కడ స్థలాలు ఖాళీగా లేవని మళ్లీవేరేచోట చూసుకోవాలని అధికారులు చెప్పడం సరైనది కాదని అన్నారు. గతంలోని ర్వాసితులుచూసి ఓకేచేసి, తీర్మానాలు ఇచ్చిన స్థలాలను కన్ఫామ్ చేయాలని వారు అన్నారు. అంతేకాక పెండింగ్ లో ఉన్న ఇంటివిలువ నష్టపరిహారాన్ని వెంటనే నిర్వాసితులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వి.ఆర్.పురం మండలంలో సుమారునాలుగు పంచాయతీలలో 41.15 కాంటూర్ల లో అర్హత పొందినేటికీ నష్టపరిహారం పొందని కుటుంబాలు ఉన్నాయని వారికి ఇంతవరకు ఇల్లుకూడా ఇవ్వలేదని,వెంటనే వారికి పరిహారంతో పాటు ఇల్లుకూడా చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గిరిజనులకు పెండింగ్ లో ఉన్నభూమికి భూమినికూడా త్వరగా చూపించాలని ప్రభుత్వాన్ని కోరారు, అలానే పెండింగ్లో ఉన్న డిఫారం పట్టాలకు సంబంధించిన పోలవరం పరిహారాన్ని కూడా వెంటనే ఇవ్వాలని కోరారు.అలానే రేకపల్లి గ్రామాన్ని కూడా 41.15 కాంటూర్ లోనే పోలవరం,నష్టపరిహారాన్ని అందించాలని కోరారు. లేకుంటే మరోప్రతిఘటనకు సిద్ధంమౌతామని హెచ్చరించారు. ఒడ్డుగూడెం గ్రామపంచాయతీ లోని బీసీకాలనీ కూడా పూర్తిస్థాయిలో ముంపులో చేర్చి పరిహారం త్వరగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, (బాలు)వైస్ మండల ప్రెసిడెంట్ వడ్డాణపు రాజారావు,మండల బి.సి, నాయకులు కాపారపు ఉమామ హేశ్వరరావు,మొడెం నరేష్,యూత్ మండల ప్రెసిడెంట్ కడుపు బాలు,కడుపు సాయి, మండల ఎస్టీ సెల్ నాయకులు కోటం జయరాజు,సోడి చిరంజీవి మాచర్ల వెంగళరావు,మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల సమస్యలు పరిష్కరించాలని వివరించా!..

## తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..



వి.ఆర్.పురం,మండలంలో పలు సమస్యలపై, చింతూరు, ఐ.టి.డి.ఏ, ప్రాజెక్టు అధికారి,దృష్టికి సమస్యలు తీసుకు వెళ్లామని,తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, తెలిపారు. బుధవారం,మీడియాకు ప్రెస్ నోట్, విడుదల చేశారు.వివరాలు ఇలా ఉన్నాయి.(1:రానున్న గోదావరి, శబరి,నదుల వరదలను ఉద్దేశించి మంజూరు అయిన,ఆర్.డబ్ల్యూ,ఎస్, ప్రత్యేక నిధులు10 లక్షల రూపాయలు వరదలను దృష్టిలో పెట్టుకొని హ్యాండ్ బోర్లు ఫ్లెషింగులు మొదలగువాటికి త్వరితగతిన వినియోగించాలని కోరారు.(2:-విద్యుత్తుకు సంబంధించి డిపార్ట్మెంట్లో మనమండలానికి ప్రత్యేక ఏ.ఈ,లేకపోవడం వల్ల మండల ప్రజలు విద్యుత్, సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది వరరామచంద్రాపురం, మండలానికి ఏ.ఈ నియమించ వలసిందిగా కోరడమైనది. (3:-గత సంవత్సరం వరద బాధితులకు అందవలసిన తక్షణ సహాయం కింద 3,000/- రూపాయల,నగదు 25 కిలోల బియ్యం వెంటనే ఇప్పించవల సిందిగా కోరామన్నారు.(4:-గత సంవత్సరం వరదల్లో వినియోగించిన నాటుపడవలకు సంబంధించిన కార్మికులకు బకాయిలు ఇప్పించవలసిందిగా కోరామని వివరించారు.(5:-మట్టపల్లి నుండి కుందులూరు మీదుగా చింతూరు మండలం నరసింగపేట గ్రామానికి అన్ని అనుమతులతో రోడ్డు పనులు ప్రారంభించవలసిందిగా వారు కోరామని చెప్పారు.ఇట్టి విషయాలపై ప్రాజెక్ట్ అధికారి సానుకూలంగా స్పందించి ప్రతి సమస్యను త్వరగా పరిష్కరిస్తామని,చెప్పారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఐ.టి.డి.పి,కన్వీనర్ ఆకోజు భాగ్యలక్ష్మి,అప్పాజీ,రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

# మహా ధర్నాను జయప్రదం చేయండి

**విద్యుత్ ఉద్యోగుల స్ట్రగుల్ కమిటి పిలుపు**



**దువ్వూరు, జులై 08 ( ప్రజా జ్యోతి )** విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక దువ్వూరు సెక్షన్ ఆఫీసు నందు స్ట్రగుల్ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నాయబ్ రసూల్ హాజరవ్వడం జరిగింది.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ యాజమాన్యం ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగుల దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఇందుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చేపట్టామని వారు తెలిపారు.అందులో భాగంగా ఈనెల 15 వ తేదీన ఎస్ పి డి సి ఎల్ ఆఫీసు,తిరుపతి వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మైదుకూరు డివిజన్ ఉపాధ్యక్షులు ఎన్ వి రమణ మాట్లాడుతూ, వేతన సవరణ కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని, పెండింగ్ లో ఉన్న 4 కరువు భత్యం బకాయిలు చెల్లించాలని, కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగులర్ చేయాలనీ, ఆయన డిమాండ్ చేశారు.డివిజన్ ఉపాధ్యక్షులు వరదా రెడ్డి, కృష్ణారెడ్డి మాట్లాడుతూ, డిస్కం పరిధిలోని పెండింగ్ లో వున్న ఉద్యోగుల కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. మైదుకూరు డివిజన్లో ఓ అండ్ ఎం కార్మికుల ప్రమోషన్లు వెంటనే కల్పించాలని వారు డిమాండ్ చేశారు.స్ట్రగుల్ కమిటీ డివిజన్ నాయకులు నరసింహ, శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతు టాటా ఏ ఐ జి పాలసీ చాలా అధ్వానంగా ఉందని ఈ పాలసీ మీద యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.అలాగే పాత పెన్షన్ అమలు చేయాలని, వారు డిమాండ్ చేశారు. చలో తిరుపతి కార్యక్రమానికి మైదుకూరు డివిజన్ లోని కాంట్రాక్టు మరియు రెగ్యులర్ ఉద్యోగులు యొక్క సంఖ్యలో పాల్గొనాలని వారు తెలియజేశారు.ఈ సమావేశంలో మైదుకూరు డివిజన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ సభ్యులు బి.సుబ్బారెడ్డి, రఘురాం రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు తెలంగాణ తరహాలో 48 వేల రూపాయలు జీతం చెల్లించాలని ఆయన తెలిపారు.అపరిమిత మెడికల్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు షరతులు లేకుండ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జయసింహ, కృష్ణ చంద్రారెడ్డి, తాహిర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ జయంతిని సేవా దినోత్సవంగా నిర్వహించిన ముదునూరి

**--ధర్మవరంలో 200 మంది పేదలకు చీరలు పంపిణీ..**

**--కేక్ కట్ చేసి మహానేతకు ఘన నివాళి**



**కాకినాడ జిల్లా జులై 8 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో ముదునూరి మురళీకృష్ణంరాజు నివాసం వద్ద మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి అయిన మహానేత వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకుడు,నరసాపురం పార్లమెంటు పరిశీలకు డు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు 200 మంది పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.మహానేత వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో ముదునూరి సీతా రామరాజు, సీంద్రిపు భాస్కర రావు, బొల్లు సీతారామరాజు, కిల్లాడి బాబ్జి, కోలా తాతబాబు, జువ్వల దొరబాబు, గొనగాల అజయ్, జువ్వల సత్యనారా యణ, కోన బాబ్జి, దొడ్డిపట్ల కృష్ణ, బొల్లు రాజబాబు, గదుల శివ, సిద్దా అప్పలరాజు, సిద్దా బాబ్జి, కేసరపు శ్రీను, దాడి శ్రీను, దోమలంక బాబ్జి, యాళ్ల ఏసుబాబు జువ్వల ముసలయ్య, కాపరపు బుజ్జి, తిమ్మిశెట్టి రాజా, బలిజీ వీర్రాజు, దాడి పుత్రయ్య, పెండ్యాల అబ్బు, కొప్పిన నరసింహమూర్తి, బొల్లు నల్లఅబ్బాయి, బొల్లు బాబ్జి, మర్రి సుబ్బారావు, దొడ్డిపట్ల శివ, సింగులూరు శేఖర్, దడాల అప్పారావు, కుడుముల శ్రీను, మారెళ్ల అన్నప్పబాబు, జువ్వల రాజు, ఎంటిపల్లి త్రిమూర్తులు, సింగులూరి నాగభూషణం, అంబటి సత్తిబాబు తదితర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళలు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏలేరు జలాశయ పరిసరాల్లో 5 వేల సీడ్ బాల్స్ జల్లిన అటవీశాఖ

**--పచ్చదనమే లక్ష్యంగా ఏలేరు వద్ద సీడ్ బాల్స్ కార్యక్రమం**

**--విద్యార్థులతో కలిసి విత్తన బంతులు జల్లిన డీఎఫ్వో రామచంద్రరావు**

**ఏలేరు జలాశయ పరిసరాల్లో 5 వేల సీడ్ బాల్స్ జల్లిన అటవీశాఖ అధికారులు**



**కాకినాడ జిల్లా జూలై 8 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**ఏలేశ్వరంలోని ఏలేరు జలాశయ మార్గానికి ఇరువైపులా,కాలువ పరిసర ప్రాంతాల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ (విత్తన బంతులు) జల్లే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఏలేశ్వరం రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ దుర్గా రాంప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా అటవీశాఖ అధికారి ఎం రామచంద్రరావు,ఏలేశ్వరం తహసీల్దార్ కే కీర్తి ముఖ్య అతిథులు గా హాజరయ్యారు.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి డీఎఫ్వో ఎం రామచంద్రరావు సీడ్ బాల్స్ జల్లే కార్యక్రమాన్ని ప్రారంభించారు.రేలా, తాని,నేరేడు, దేవకాంచనం,కొండ బూరుగ,తెల్లపాల తదితర వివిధ రకాల జాతులకు చెందిన 5 వేల విత్తన బంతులను ఏలేరు జలాశయం కాలువ పరిసర ప్రాంతాల్లో జల్లారు.ఈ సందర్భంగా డీఎఫ్వో ఎం రామచంద్రరావు మాట్లాడుతూ. విత్తన బంతుల ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ పచ్చదనం,పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని విద్యార్థు లకు సూచించారు. తహసీల్దార్ కె కీర్తి మాట్లాడుతూ. ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణ దిశగా అడుగులు వేయాలని, మొక్కల పెంపకం ప్రాముఖ్యతను తెలుసుకుని వాటి సంరక్షణ కు కృషి చేయాలని కోరారు.రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ దుర్గా రాంప్రసాద్ మాట్లాడుతూ అడవుల సంరక్షణ, అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ నాగేశ్వర రావు,అటవీశాఖ అధికారులు మీనాక్షి,ఈశ్వరరెడ్డి, అప్పలకొండ సురేష్,వీఆర్వో అవసాల కిషోర్,గురుకుల పాఠశాల అధ్యా పకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాశి (వారణాసి)లో అన్నదాన కార్యక్రమం



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ జూలై (8)** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం చిన్నశంకర్లపూడి గ్రామానికి చెందిన... కీ:శే:- స్వర్గీయ... ఏపూరి వెంకయ్యమ్మ గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు ఏపూరి సత్యనారాయణ శ్రీమతి సూర్యుడు దంపతుల ఆర్థిక సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఏపూరి సత్యనారాయణ శ్రీమతి సూర్యుడు దంపతులు గత 32 సంవత్సరాల నుండి కాశీ విశ్వనాథ్ ని ప్రతి సంవత్సరం దర్శించుకోవడం జరుగుచున్నది. 33 వ సంవత్సరం కుటుంబ సమేతంగా కాశీ విశ్వనాథ్ దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని ఏపూరి సత్యనారాయణ సూర్యుడు దంపతులు కొనియాడారు... అనంతరం ఈరోజు ఎఖ గ్రాండ్ హోటల్ (సత్రం) కాశీలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.. అన్నదాన కార్యక్రమంలో ఏపూరి శ్రీనివాసరావు శ్రీమతి అన్నపూర్ణ దంపతులు మరియు బంధుమిత్రులు కటారి రాధా కృష్ణ . ములికే శ్రీనివాస్. గాది కృష్ణ. ఏపూరి రాంబాబు. గోళ్ళ ఏసుబాబు. గొల్లపల్లి బాబ్జి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

## కొమ్ముచిక్కాలలో ఘనంగా జరిగిన వైయస్సార్ జయంతి వేడుకలు.



**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూలై 8.** దివంగత ముఖ్యమంత్రి మహానేత వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి వేడుకలు పోడూరు మండలం కొమ్ముచిక్కాలలో మండల వైయస్సార్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తొలుత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలకొల్లు నియోజకవర్గం వైయస్ఆర్.సి.పి ఇంచార్జి గుడాల శ్రీహరి గోపాలరావు రాష్ట్ర కార్యదర్శి యడ్లతాతాజి జడ్పిటిసి గుంటూరి పెద్దిరాజు మండల అధ్యక్షులు కొర్రపాటి వీరాస్వామిలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించిన వై రాజశేఖర రెడ్డి నేటికీ ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచి ఉన్నారన్నారు. అనంతరం పేదలకు వైసీపీ నాయకులతో కలిసి దుప్పట్లు పంపిణి చేశారు. ఎంపీపీ సబితా సుమంగళి గ్రామ వైస్సార్సీపీ అధ్యక్షులు వడ్లపాటి సురేష్ పెండ్రా అంజి సూరిబాబు ముత్యాలు బాలాజీ సంజయ్ కుమార్ పెదపాటి పెద్దిరాజు దేవ రాజేష్ వివిధ అనుబంధ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## పంటల బీమా చేసుకోండి

## ఏవో అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు, జులై08 ( ప్రజా జ్యోతి )** ఖరీఫ్ పంట కాలంలో సాగు చేసిన పంటలైన వరి, కంది,జొన్న, మినుము, ఉల్లి మరియు పసుపు పంటలకు పంటల బీమా చేసుకునే సౌకర్యం ప్రభుత్వం కల్పించినది పంటల భీమా నమోదు చేసుకోవాలని ఏవో అమర్నాథ్ రెడ్డి తెలిపారు. ఎకరాకు కట్టవలసిన ప్రీమియం వివరాలు వరి -రూ 85/,కంది -రూ 36/-జొన్న -రూ 38/-మినుము -రూ 38/-ఉల్లి -రూ 91/-పసుపు -రూ 182/-వరి పంటకు ఆగస్టు 15 వరకు చివరి తేదీ మిగతా అన్ని పంటలకు జూలై 31 చివరి తారీకు వాతావరణ ఆధారిత పంటల బీమా వేరుశెనగ -రూ 567/-చీని/బత్తాయి -రూ -2023/-అరటి -3061/-జులై 31న ఆఖరి తేదీ వరకు గడువు.దువ్వూరు మండలంలోని ఖరీఫ్ పంట కాలంలో సాగుచేసిన పంటలకు బీమా చేసుకోవాల్సిందిగా మీ గ్రామ పరిధిలోని రైతు సేవా కేంద్రం పరిధిలోని గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద పంట నమోదు దృవీకరణ పత్రం పొంది బీమా చేసుకోవాలని.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

## ఎంఈఓ రమణయ్య



**దువ్వూరు, జులై08 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలంలోని ఇడమడక గ్రామ ప్రభుత్వ ఎంపీయూపీ పాఠశాలను ఎంఈఓ-1 కె. రమణయ్య ఎంఈఓ-2 ఎస్. భాస్కర్ మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ సమన్వయంతో పనిచేస్తూ, విద్యార్థులకు అందజేసిన వర్క్బుక్స్ మరియు రెడీనెస్ పుస్తకాలను సమర్థవంతంగా వినియోగించి విద్యార్థులను విద్యా పరంగా సంసిద్ధులను చేయాలని ఆదేశించారు.పాఠశాల విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.అదేవిధంగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా నాణ్యమైన విద్య అందించినప్పుడే తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెరుగుతుందని, తద్వారా ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ఆసక్తి చూపుతారని వివరించారు.

## 22 వార్డులో సర్ పై ఇంటింటికి అవగాహన



**గుంతకల్లు జూలై 8 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి ఆదేశాల మేరకు పట్టణంలోని 22 వ వార్డ్లో 59 మరియు 60 పోలింగ్ బూత్లోనందు సర్ ప్రోగ్రాంలో బాగంగా బి ఎల్ ఓ లు సాయి కృపా, వర లక్ష్మి, ఆర్ పి లు వరలక్ష్మి, సుజాత, టిడిపి, బిజెపి నాయకులు ఇంటిటా మరియు కోన్ని సెంట్రల్ ఓటర్లు ఫోరంలు 6,7,8 వార్డు లోని ప్రజలకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఆర్డీవో, తాసిల్దార్, మునిసిపల్ కార్యాలయం సిబ్బంది పర్యవేక్షచినారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు 22 వ వార్డ్ ఇంచార్జ్, మాజీ కౌన్సిలర్, గుంతకల్లు పట్టణ ఉపాధ్యక్షురాలు గుత్తి యాస్మిన్, బిఎల్ఏ షైక్ సైఫుల్లా, బోయ సురేష్ , మాజీ జిల్లా మైనారిటీ ఆధ్యక్షులు గుజిరి మహమ్మద్ ఖాజా, బిజెపి నాయకులు కొలిమి రామాంజనేయులు, టిడిపి నాయకులు మల్లికార్జున, కె వలి భాష , వి.రహంతుల్లా, అజీమ్, కె.రఫీక్ మరియు కూటమి నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## దువ్వూరు లో...ఘనంగా వైఎస్ఆర్ 77వ జయంతి వేడుకలు



**దువ్వూరు, జులై08 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలో డాక్టర్ వైఎస్ఆర్ 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.దువ్వూరు మూడు రోడ్ల కూడలి వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసి వైయస్సార్ జోహార్ అంటు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం మండల వైసీపీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి, పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్న సింగనపల్లె లో ఘనంగా వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించిన రెడ్డి సంఘం నాయకులు,వైసిపి నాయకులు



**దువ్వూరు, జులై 08 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల పరిధిలోని చిన్న సింగనపల్లె గ్రామంలో మంగళవారం డాక్టర్ వైఎస్ రాజ శేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, వైసీపీ నాయకులు నారుపల్లె విజయ భాస్కర్ రెడ్డి ఇరగంరెడ్డి పద్మనాభరెడ్డి, బొమ్ము ఓబుల్ రెడ్డి,నారుపల్లె వెంకట సుబ్బారెడ్డి, తుమ్మల రాజేష్ కుమార్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు బొమ్మ కొండారెడ్డి, అమ్మిరెడ్డి సత్యం రెడ్డి , కూర ఓబుల్ రెడ్డి, మద్దా లక్ష్మినారాయణ రెడ్డి, మద్దా ఆంజనేయులు రెడ్డి, ఇరగంరెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ గడువును వెంటనే పొడిగించాలి ప్రజాస్వామ్య హక్కులను కాలరాయొద్దు

**సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు**




**లక్కిరెడ్డిపల్లి జూలై 08 ప్రజా జ్యోతి** లక్కిరెడ్డిపల్లి ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన చివరి గడువు ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో వెంటనే గడువును పొడిగించి ప్రతి అర్హుడికి అవకాశం కల్పించాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్ది గాళ్ళ శ్రీనివాసులు అన్నారు, బుధవారం స్థానిక సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు, కార్మికులు, రైతులు, వృద్ధులు, మహిళలు మరియు పేద ప్రజలలో అధిక శాతం మంది ఇంకా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోలేకపోయారు. సాంకేతిక సమస్యలు, సరైన అవగాహన లేకపోవడం, అధికారుల వద్ద తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల అనేక మంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో గడువును ముగించడం అంటే వేలాది మంది ప్రజలను వారి హక్కులకు దూరం చేయడమే అవుతుంది. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి తన హక్కులను వినియోగించుకునే అవకాశం కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. కానీ ప్రజల సమస్యలను పక్కనపెట్టి గడువులను బలవంతంగా ముగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. అందువల్ల ఎస్ఐఆర్ గడువును కనీసం మరో నెల రోజుల పాటు పొడిగించి, గ్రామస్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి, ప్రతి అర్హుడికి నమోదు చేసుకునే అవకాశం కల్పించాలి.లేకపోతే ప్రజల హక్కుల పరిరక్షణ కోసం సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపట్టడం తప్ప ప్రభుత్వానికి మరో మార్గం ఉండదని హెచ్చరిస్తున్నాము.ప్రజాస్వామ్య హక్కులను కాపాడండి.ఎస్ఐఆర్ గడువును వెంటనే పొడిగించండి! ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కొమ్ము ఓబులేసు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు పసల ఆంజనేయులు, చుక్క జగన్ బాబు, తదితరులు పాల్గొన్నారు

# నాఆయుష్ కూడా నీవేపోసుకొని నిండునూరేళ్లు చల్లగా ఉండాలి!..





**జనసేనపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..**

**వి.ఆర్.పురం,జులై8(ప్రజాజ్యోతి ప్రతినిధి)**నాఆయుస్సు కూడా నీకే నిండునూరేళ్లు సంతోషంగా ఉండాలని,జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, ఎం.పి.డి.వో, స్పెషల్ ఆఫీసర్ ఇమ్మానియేల్, ఉద్దేశించి అన్నారు. బుధవారం, ఎం.పి.డి.వో, కార్యాలయంలో కలిసి, బాగోగులు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించారు. గతనెల గుండె సంబంధిత సమస్యను ఎదుర్కొని, చికిత్స అనంతరం తిరిగి డ్యూటీలో, మళ్లీ జాయిన్ అయ్యారు.ఈసందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజే శారు.ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాసేవే పరమాధిగా భావించి మండలంలో మంచిఅధికారిగా అనతికాలంలోనే మంచిపేరు సాధించారని పేర్కొన్నారు. మీ ఆలోచన, మీకష్టం, ప్రజలకోసం ఆలోశించేతీ రు అభినందనీయమని వివరించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాసరావు, జనసేనపార్టీ వీరమహిళ బాగుల ప్రమీలా రాణి,మండల కార్యదర్శి బాగుల అంజన్ రావు,పవన్ కళ్యాణ్, సహాయ కార్యదర్శి మాచర్ల వేణుబాబు,ములకాల కిషోర్, ముంజపు శ్రీరామ్,పరాంకుశ మణికంఠ,కెచ్చల పోషి రెడ్డి, కొత్తూరి శేషు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి**



**తాళ్లపూడి, జులై 8, ప్రజాజ్యోతి న్యూస్** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని పురస్కరించుకుని తాళ్లపూడి మండలం పరిధిలో ఉన్న మరియు మండల మండల కేంద్రమైన తాళ్లపూడిలో జన్మదిన వేడుకలను వైసిపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసినివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న వైయస్సార్ మన మధ్య లేకపోయినా ప్రతి పేద ఇంట్లో ఆయన ఇంకా బ్రతికే ఉన్నాడన్నారు. 'ఆరోగ్యశ్రీ' ను తీసుకువచ్చి ఎంతోమంది ప్రాణాలను నిలబెట్టి ప్రాణదాతగా నిలిచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా పేద విద్యార్థులు ఫీజులు చెల్లించలేక చదువు ఆపిన విద్యార్థులకు' ఫీజురీయింబర్స్ మెంట్' ను తీసుకువచ్చి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేశారని అన్నారు. అప్పులతో బాధపడిన రైతన్నకు 'రుణమాఫీ' చేసి రైతులకు అండగా నిలిచారన్నారు. అటువంటి మహానుభావుడు జయంతి జరుపుకోవడం మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అనిఅన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా యాక్టివిటీ సెక్రటరీ వంబోలు పోసిబాబు, వైకాపా సీనియర్ నాయకులు బండ్రెడ్డి వెంకటేశ్వరరావు, బండ్రెడ్డి సత్యనారాయణ, ఆర్యవైశ్య ప్రముఖులు కంకిపాటి బాబురావు, మండల వైస్ ప్రెసిడెంట్ కొసన్న శివ, రాచర్ల నవీన్, ఇర్లపాటి కిరణ్ వనిమిరెడ్డి శ్రీనివాస్, కుంబాల ఆనంద్, పొయిదాపు రాజ్ కుమార్, జొన్నకూటి కుమార్ రాజా, అయినపర్తి సందీప్, నాయుడు రత్నాజీ, ఎడ్ల నాగబాబు, ఇర్లపాటి కిరణ్, చిట్టాల రాము, డివి సత్యనారాయణ, సీలబోయిన శ్రీనివాస్ మరియు వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## అనంతపురం జిల్లా పామిడి పట్టణంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు బేల్దారి అల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు







**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి పట్టణంలో నాగిరెడ్డి కాలనీ నందు వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి ,టౌన్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో పామిడి మండల కన్వీనర్లు , వార్డ్ ఇన్చార్జిలు,వైయస్సార్సీపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్సీపి యూత్ బేల్దారి అల్లా అభిమానులు అలాగే నాగిరెడ్డి కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నా కొడుకు నుండి నాకు రక్షణ కల్పించండి

**ఓ మాతృమూర్తి ఆవేదన..!**

**అధికారులు తనకు రక్షణ కల్పించాలని వేడుకోలు**



**ఎటపాక, జూలై 8 (ప్రజాజ్యోతి):** ఇటీవల 'తన, మన' అనే భేదం లేకుండా వరుస అఘాయిత్యాలు జరుగుతున్న వేళ, కన్న కొడుకే కాలయముడిగా మారాడంటూ ఓ వృద్ధురాలు కన్నీరుమున్నీరైంది. "నా చిన్న కొడుకు నుండి నాకు ప్రాణభయం ఉంది.. అధికారులు స్పందించి నాకు రక్షణ కల్పించాలి" అని కోరుతూ సదరు మాతృమూర్తి బుధవారం నాడు మీడియాను ఆశ్రయించింది.

**మానవత్వంతో ఆశ్రయం ఇస్తే.. వీధులపాలు చేశారు!**

వివరాల్లోకెళితే.. ఎటపాక మండల కేంద్రానికి చెందిన రాయిని హైమావతి (70) అనే వృద్ధురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు రాయిని రమణ జులాయిగా తిరిగి, అప్పులపాలై తన సొంత ఇంటిని అమ్ముకున్నాడు. రోడ్డున పడిన కొడుకు సంసారాన్ని చూసి చలించిపోయిన ఆ తల్లి, గతంలో ప్రభుత్వం తనకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిలో మానవత్వంతో వారికి ఆశ్రయం కల్పించింది.అయితే, ఆదరించిన అమ్మపైనే ఆ కొడుకు ప్రతాపం చూపించడం మొదలుపెట్టాడు. కాలక్రమేణా ఆ ఇందిరమ్మ ఇల్లే తనదంటూ, కన్నతల్లిని ఆ సొంత ఇంటిలో ఉండనివ్వకుండా చిన్న కుమారుడు, కోడలు కలిసి వేధించడం ప్రారంభించారు. ఇల్లు ఆక్రమించుకోవడమే కాకుండా, ప్రశ్నించినందుకు నిత్యం దుర్భాషలాడుతూ, నిర్దాక్షిణ్యంగా ఆమెను మెడపట్టి బయటకు గెంటివేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితురాలు ఆరోపించారు.

**న్యాయం చేయాలని వేడుకోలు..**

వయసు పైబడిన తరుణంలో ఆసరాగా ఉంటాడనుకున్న కొడుకే నరకం చూపిస్తున్నాడని, ఎదురు తిరిగితే చంపేస్తానని బెదిరిస్తున్నాడని ఆమె కన్నీటిపర్యంతమైంది. తన చిన్న కుమారుడు రమణ నుండి తనకు తీవ్ర ప్రాణహాని ఉందని, ఈ విషయమై ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. సమగ్ర విచారణ జరిపి, తనకు ప్రాణరక్షణ కల్పించడంతో పాటు తగిన న్యాయం చేయాలని పత్రికాముఖంగా అధికారులను వేడుకున్నారు.

# వీరబల్లి మండల బిసి సంక్షేమ వసతి గృహం మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. ఏఐ ఎస్ పి

**దశాబ్దాల కాలంగా విద్యార్థులకు ఆసరాగా ఉన్న వసతి గృహ మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.**

**వీరబల్లి ఎంపీడీవో జవహర్ బాబుకు వినతిపత్రం అందజేయడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల లవకుమార్**




**వీరబల్లి జూలై 08 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం వీరబల్లి మండల పరిధిలో ఉండే బీసీ సంక్షేమ వసతి గృహాన్ని మూసివేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ పవర్ ఏఐ ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల లవ కుమార్ వీరబల్లి మండలం ఎంపీడీవో జవహర్ బాబు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1987వ సంవత్సరంలో ఏర్పాటుచేసిన ఈ వసతిగృహాన్ని అప్పటినుండి ఇప్పటివరకు దాదాపు వేలమంది విద్యార్థిని విద్యార్థులకు ఆసరాగా నిలవడం జరిగింది. విద్యను అభ్యసించే దానికి అవకాశం కల్పించింది. విద్యార్థులు లేరనే సాకుతో వసతి గృహాన్ని మూసివేసే ఆలోచనలను ఈ రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని వారు కోరారు. ఉన్నఫలంగా అధికారులు నిర్ణయాలు తీసుకోవడం వల్ల విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారు అవుతుందన్నారు. గతంలో వీరబల్లి మండలంలో సోషల్ వెల్ఫేర్ వసతి గృహం, మట్లి బీసీ సంక్షేమ వసతిగృహం ఉన్నాయి, వాటిని కూడా మూసివేయడం జరిగింది. ఆ కోవలోనే ఇప్పుడు ప్రస్తుతం ఉన్న వసతి గృహాన్ని కూడా చేర్చాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పేద మధ్యతరగతి విద్యార్థులకు ఆసరాగా ఉన్న ఈ ఒక్క దాన్ని కూడా లేకుండా చేయాలని ఆలోచన మానుకోవాలన్నారు. నూతన అడ్మిషన్లకు అవకాశం కల్పించి కొత్త అప్లికేషన్లు తీసుకోవాలని విద్యార్థి సంఘంగా మేము డిమాండ్ చేస్తున్నాము. వీరబల్లి ప్రభుత్వ బీసీ సంక్షేమ వసతి గృహాన్ని మూసివేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఆల్ ఇండియా స్టూడెంట్స్ పవర్ (ఏఐఎస్పి) తీవ్రంగా ఖండిస్తోంది. పేద, గ్రామీణ మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఆశాకిరణంగా నిలిచిన ఈ వసతి గృహాన్ని మూసివేయడం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యక్ష దాడి చేయడమే అన్నారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వం, ఉన్న వసతి గృహాలనే మూసివేయడం అత్యంత బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకొని, వసతి గృహాన్ని యథావిధిగా కొనసాగించడంతో పాటు అవసరమైన వసతులను కల్పించాలని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నాము.ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే, విద్యార్థులతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి ఏఐఎస్పి వెనుకాడదని స్పష్టం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిట్లూరు వెంకటరమణ పాల్గొన్నారు

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ హ్యాకథాన్ నిర్వహణ

**రాయచోటి, జూలై 8 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ హ్యాకథాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా ఇండస్ట్రీస్ శాఖ అధికారి నాగార్జున ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక ప్రపంచంలో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ఏ ఐ) కీలక పాత్ర పోషిస్తోందని, విద్యార్థులు భవిష్యత్ సాంకేతిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవడం అత్యంత అవసరమని అన్నారు. దేశవ్యాప్తంగా ఒక లక్ష మంది విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఈ మహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ అసోసియేట్స్ పి. సిల్వియా, పి. వినోద్ కుమార్, ఎం. కృష్ణ చైతన్య విద్యార్థులకు వివిధ ఆధునిక సాంకేతిక అంశాలను వివరించారు. వివిధ టెక్నాలజీల సమన్వయంతో రూపొందించిన ప్రాజెక్ట్ నమూనాలను ప్రదర్శిస్తూ వాటి ప్రాముఖ్యత, భవిష్యత్ అవకాశాలు, పరిశ్రమల్లో వాటి వినియోగం, పరిశోధనా రంగంలో వాటి అవసరాన్ని సమగ్రంగా వివరించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రతి రంగంలోనూ ఏ ఐ వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, విద్యార్థులు సంప్రదాయ విద్యతో పాటు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను కూడా అలవర్చుకోవాలని, తద్వారా





ఉద్యోగ, పరిశోధన మరియు స్టార్టప్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వక్తలు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ, ఇలాంటి హ్యాకథాన్‌లు, వర్క్‌షాప్‌లు, సెమినార్లు విద్యార్థుల్లో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించడమే కాకుండా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ శిక్షణను అందిస్తాయని తెలిపారు. అలాగే ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం, సర్టిఫికేషన్, ప్లేస్‌మెంట్ అవకాశాలు, నవకల్పన ఆలోచనలకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా యువతను ఇన్నోవేటర్లుగా తీర్చిదిద్దడమే కళాశాల లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు ఏఐ, మిషన్ లెర్నింగ్ , డేటా అనాలిటిక్స్ వంటి రంగాల్లో లోతైన అవగాహన పెంపొందించుకొని పరిశ్రమలతో అనుసంధానం ఏర్పరచుకోవడంతో పాటు స్టార్టప్‌లు, పరిశోధనా రంగాల్లో రాణిస్తూ భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ మాట్లాడుతూ, విద్యార్థులను పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యాలను పెంపొందించడమే కళాశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్ కెరీర్‌కు ఎంతోఉపయోగపడతాయని, ప్రతి విద్యార్థి ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు 54 నమూనాలను ప్రదర్శించగా 12 ప్రాజెక్టులు ఎంపికై ఎం ఎస్ ఎం ఈ ఢిల్లీ పంపించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఏ. నరేష్, మేనేజ్‌మెంట్ ప్లేస్‌మెంట్స్ విభాగాధిపతి డాక్టర్ కె. ఇంతియాజ్, ఏఐ డీఎస్ విభాగాధిపతి పి. సుభహాన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి వి. ప్రతాప్ రావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. శ్రావణ్ కుమార్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి బి. సౌజన్య, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఏ. కరుణాకర్, బేసిక్ సైన్సెస్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. నాగేంద్ర, ఎన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలలపై హింస,వేధింపులు పూర్తిగా నిర్మూలించాలి!..

ప్రతీ చిన్నారికి విద్య!..

ఆరోగ్యం,పోషణ,రక్షణ,అవకాశాలు కావాలి!..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల రక్షణ, కమీషన్ సభ్యులు!..

ఉండవల్లి గాంధీబాబు!..

**వి.ఆర్.పురం,జులై8(ప్రజాజ్యోతి ప్రతినిధి)**రూరల్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న,బాలబడిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమీషన్ సభ్యులు, ఉండవల్లి గాంధీబాబు,మందాల గంగ సూర్యనారాయణ, ప్రారంభించి,ప్రతీ చిన్నారికి,బాలలకు,విద్యా,ఆరోగ్యం, పోషణ, రక్షణ, కల్పించడమే లక్ష్యమని,వారు స్పష్టంచేశారు. బుధవారం పెదపర్లు గ్రామం,జి. మాడుగుల,మండలం,అల్లూరి సీతారామరాజు జిల్లాలో,ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ, ప్రతిచిన్నారికి, విద్య,ఆరోగ్యం, పోషణ,రక్షణ మరియు సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.






పిల్లల సమగ్ర అభివృద్ధికి కుటుంబం,పాఠశాల,ప్రభుత్వం మరియు సమాజం సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థ,బాల్య వివాహాలు, బాలలపై హింస, వేధింపులను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రతి చిన్నారి సురక్షితమైన, ఆనందకరమైన మరియు హక్కులు పరిరక్షించబడే వాతావరణంలో ఎదిగేలా అందరూ తమవంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఎస్.ఎస్, ప్రతినిధులు కిరణ్,పద్మ,వసు,డాక్టర్ రోహిత్, సీ.ఈ.ఓ బాలు, మరియు సంబంధిత శాఖల అధికారులు, గ్రామపెద్దలు,గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆద్యుడు

**సంక్షేమానికి చిరునామా మహానేత వైఎస్ఆర్**

**మీ బాటలోనే నడుస్తూ మీ ఆశయాల సాధనే మా లక్ష్యం**

**వైఎస్ఆర్ 77వ జయంతి సందర్భంగా రామాపురంలో వైఎస్ఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన గడికోట శ్రీకాంత్ రెడ్డి, రెడ్డప్ప గారి రమేష్ కుమార్ రెడ్డి**



**రామాపురం జూలై 08 ప్రజా జ్యోతి** అభివృద్ధికి నడకలు నేర్పి, సంక్షేమ పాలనకు కొత్త నిర్వచనం ఇచ్చిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, హిందూపురం నియోజకవర్గ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మహానేత డాక్టర్ వైఎస్ఆర్ 77వ జయంతి సందర్భంగా బుధవారం రామాపురంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్ఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో స్వర్ణయుగాన్నిచూసిందన్నారు. పేద ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఆరోగ్యశ్రీ, అత్యవసర వైద్య సేవల కోసం 108, గ్రామీణ ప్రజలకు 104 వైద్య సేవలు, అర్హులందరికీ గృహ నిర్మాణం, రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి కోట్లాది మంది ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న మహానేత వైఎస్ఆర్ అని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కుతుందని, మన ప్రాంతానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తూ వెలిగల్లు, జరికోన, శ్రీనివాసపురం ప్రాజెక్టులను నిర్మించి రైతాంగానికి అపారమైన మేలు చేశారని తెలిపారు. రాయచోటి ప్రజలపై వైఎస్ఆర్‌కు ప్రత్యేకమైన అభిమానం ఉండేదని గుర్తు చేసిన ఆయన, రాయచోటి పట్టణ దాహార్తిని తీర్చడంతో పాటు రింగ్ రోడ్డు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, పలు విద్యా సంస్థలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. మహానేత వైఎస్ఆర్ చూపిన ప్రజాసేవా మార్గంలోనే నడుస్తూ ఆయన ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. హిందూపురం నియోజకవర్గ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్రంలో అభివృద్ధి అంటే ఏమిటో, సంక్షేమ పాలన ఎలా ఉండాలో మహానేత వైఎస్ఆర్ తన పాలనతో దేశానికే ఆదర్శంగా చూపించారని అన్నారు. రైతు, పేద, విద్యార్థి, మహిళ, కార్మికుడు ఇలా సమాజంలోని ప్రతి వర్గం సంక్షేమమే ఆయన పాలన లక్ష్యమని పేర్కొన్నారు. అందుకే ప్రజల హృదయాలలో వైఎస్ఆర్ శాశ్వతంగా నిలిచిపోయారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి వైఎస్ఆర్ అభిమానిబాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున జోహార్ వైఎస్ఆర్, వైఎస్ఆర్ ఆశయాలే మా ఆశయాలు అంటూ నినాదాలు చేస్తూ మహానేతకు ఘనంగా నివాళులర్పించారు. మండల వ్యాప్తంగా ఎంపిటిసి లు,మాజీ సర్పంచ్ లు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువత భారీగా పాల్గొన్నారు.

# గూటుపల్లి రైతులకు భారీ ఊరట

**22ఏ నిషేధిత జాబితా నుంచి 2,074.59 ఎకరాల భూములకు విముక్తి**

**బేతంచెర్ల, జూలై 8 (ప్రజా జ్యోతి)** నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గంలోని బేతంచెర్ల మండలం గూటుపల్లి గ్రామ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. గ్రామ పరిధిలోని 2,074.59 ఎకరాల భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ ప్రభుత్వం జీవో నెం.77ను జారీ చేసింది. దీంతో చాలా కాలంగా భూ లావాదేవీల విషయంలో ఇబ్బందులు పడుతున్న వందలాది మంది రైతులకు ఊరట లభించింది. గూటుపల్లి గ్రామ పరిధిలోని 142 సర్వే నంబర్లలో ఉన్న ఈ భూములు 22ఏ నిషేధిత జాబితాలో ఉండటంతో రైతులు రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం, బ్యాంకుల నుంచి రుణాలు పొందడం, ఇతర భూ సంబంధిత లావాదేవీలు నిర్వహించడం సాధ్యంకాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని రైతులు పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లగా, ప్రజాప్రతినిధులు కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతుల వినతులు, ప్రజాప్రతినిధుల కృషిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం భూముల రికార్డులను పరిశీలించి, 2,074.59 ఎకరాల భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ జీవో నెం.77ను విడుదల చేసింది. దీంతో ఆయా భూములపై ఇకపై రిజిస్ట్రేషన్లు, బ్యాంకు రుణాలు, ఇతర భూ సంబంధిత లావాదేవీలకు మార్గం సుగమమైంది. ఈ సందర్భంగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గతంలో ఏర్పడిన భూ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ రైతులకు న్యాయం చేస్తున్నామని పేర్కొన్నారు. చిరకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య పరిష్కారం కావడంతో గూటుపల్లి గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. రైతులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి, మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో తమ భూములకు పూర్తి స్వేచ్ఛ లభించిందని, ప్రభుత్వం చేసిన సహాయాన్ని ఎప్పటికీ మరచిపోలేమని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.



## విద్యుత్ కోతలతో రోడ్డెక్కిన రైతులు

**కంబదూరు సబ్‌స్టేషన్ ఎదుట రైతుల ఆందోళన**




**కంబదూరు జులై 8:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గత రెండు రోజులుగా తీవ్ర విద్యుత్ అంతరాయం నెలకొనడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాగునీటికి విద్యుత్ అందక నాట్లు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బాధిత రైతులు సోమవారం కంబదూరు విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్న తమకు విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో కుటుంబాలను ఎలా పోషించాలంటూ వాపోయారు. ప్రతి నెల విద్యుత్ సరఫరా సమయాలను అధికారులు రికార్డులు చేసి, నిర్ణీత సమయాల్లో కరెంట్ ఇస్తామని సెల్‌ఫోన్ల ద్వారా సమాచారం పంపుతున్నప్పటికీ, అవి కేవలం సందేశాలకే పరిమితమవుతున్నాయని, ఆచరణలో అమలు కావడం లేదని రైతులు ఆరోపించారు. సమాచారం అందుకున్న కళ్యాణదుర్గం ఏడీఈ రైతులతో నేరుగా సెల్‌ఫోన్‌లో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. అనంతరం అధికారులు రైతులకు విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు తమ ఆందోళనను విరమించారు.

## డోన్‌లో రూ.30 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**లబ్ధిదారులకు అండగా ప్రభుత్వం: ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి**



**డోన్, జూలై 8,(ప్రజా జ్యోతి)** ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సిఎమ్ ఆర్ఎఫ్) ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన మొత్తం రూ.30 లక్షల విలువైన చెక్కులను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తీవ్రమైన అనారోగ్యాలు, అత్యవసర వైద్య చికిత్సలు, ప్రమాదాలు తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సాయం ఎంతో ఊరటనిస్తోందని తెలిపారు. అవసరంలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందేలా నిరంతరం కృషి చేస్తామని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమకు ఆర్థిక చేయూత అందించిన రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య ,జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శ లొద్ద శేఖర్ , ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అమలాపురంలో స్వర్గీయస్త్ర రాజశేఖర్ రెడ్డి గారి 77వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నాం.

**రాష్ట్ర వైఎస్ఆర్పి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూన్ 2 కొల్లు త్రినాధ వర్మ**





**అంబేద్కర్ కోనసీమ జిల్లా జూలై 08( ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఈరోజు అమలాపురం వైఎస్ఆర్పి కోఆర్డినేటర్ డాక్టర్ గారి అధ్యక్షతన స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారి 77వ జయంతి వేడుకలు జరుపుకోవడానికి ఎమ్మెల్సీలు, బొమ్మి ఇస్రాయిల్ కుడిపూడి సూర్యనారాయణ గారు మాజీ ఎంపీ చింత అనురాధ గారు రాష్ట్రవైయస్ఆర్పి ఆర్టిఐ వింగ్ బుకింగ్ ప్రెసిడెంట్ జూన్ 2 అనాధ వర్మ పలువురు రాష్ట్ర జిల్లా మండలి గ్రామ కమిటీ కార్యకర్తలు వైయస్ఆర్పి పనులు పెద్ద సంఖ్యలో వచ్చి ఆ మహానేత స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి అపర భగీరథుడు పేదల ఫేవరెట్ ముఖ్యమంత్రి సంక్షేమ ప్రదాత ఆరోగ్య ప్రదాత రైతు పక్షపాతి శ్రీ ఔటర్ స్వర్గీయ వైయస్సార్ కి ఘన నివాళిని అర్పించారు రెండుసార్లు సమైక్యాంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసి ఓటమి ఎరగని ధీరుడుగా ఆయన చరిత్రపుటాల్లో ఎక్కారు పచ్చద్యులకు గుండెల్లో రైళ్లు పరిగెట్టించి ఆయన రాజకీయ ప్రస్థానంలో ప్రత్యర్థులపై ఆయన ప్రయోగించే రాజకీయ ఎత్తుగడలు యోహాలు ఆశ్చర్యకితని చేశాయి ఆయన 1500 కిలోమీటర్లు సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజ హాలో మేమేక్యమై వారి కష్టనష్టాలను తెలుసుకొని రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సముచిత పాలన అందించిన మహోన్నత వ్యక్తి ప్రతి వ్యక్తికి ఆరోగ్య భరోసానిచ్చే ఆరోగ్యశ్రీని అత్యవసర సమయాల లో 108 సేవలు అందుబాటులోనికి తెచ్చి రైతులకు ఉచిత విద్యుత్ ని ఇచ్చి సుమారు 50 పైగా ఇరిగేషన్ ప్రాజెక్టులను తీసుకువచ్చి ఆంధ్ర రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి సుభిక్షంగా రైతులు పంటలు పండించే లాగా చేసి అపర కుబేరుడు గా పేరుందినటువంటి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డికి ఘన ని వాలులు అర్పించి ఆయన చేసినటువంటి ప్రజాసేవను మరువలేవమని పలువురు నేతలు వాపోయారు వైయస్సార్ అమరహే వైయస్సార్ అమరహే అని స్లొగన్స్ ఇస్తూ నినాదాలు చేశారు 2029ల. రాష్ట్రంలో ఉన్న వైఎస్సార్సీపీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు జగన్ జగన్ గారిని మరల మనం ముఖ్యమంత్రి చేయడమే వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి ఇచ్చే ఘన నివాళులని కేటి వర్మ ఉద్ఘాటించారు

# యష్, కియారా అద్వానీ క్రేజీ రొమాన్స్.. టాక్సిక్ నుంచి 'తబాహి' వీడియో సాంగ్ విడుదల

రాకింగ్ స్టార్ యష్ హీరోగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'టాక్సిక్' సినిమా నుంచి మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాలోని మొదటి సింగిల్ 'తబాహి' వీడియో సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ వీడియోలో యాష్, కియారా అద్వానీల మధ్య ఉన్న హాట్ కెమిస్ట్రీ స్క్రీన్‌పై మ్యాజిక్ క్రియేట్ చేసింది. ప్రతి ఫ్రేమ్‌లోనూ వీరిద్దరి లవ్ అండ్ ఇంటెన్సిటీ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. పాట యావరేజ్‌గా ఉన్నప్పటికీ, విజువల్స్ మాత్రం సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేశాయి. గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో నయనతార, హుమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత, అక్షయ్ ఒబెరాయ్, సుదేవ్ నాయర్, అమిత్ తివారీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రవి బస్రూర్, తనిష్క్ బాగ్చీ, ఫహీమ్ అబ్దుల్లా తదితరులు సంగీతం అందిస్తుండగా, ఈ తెలుగు వర్షన్ పాటకు రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించారు. కెవిఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్లపై వెంకట్ కె. నారాయణ, యాష్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 2026 ఆగష్టు 26న ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.




# 22 ఏళ్ల తర్వాత నటుడిగా థమన్.. ఆసక్తికరంగా 'హృదయం మురళి' ట్రైలర్




కోలీవుడ్ యంగ్ హీరో అథర్వ మురళి, మలయాళ స్టార్ యాక్టర్ ఫహద్ ఫాజిల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'హృదయం మురళి' ఆకాష్ భాస్కరన్ దర్శకత్వంలో యూత్ ఫుల్ ఎమోషనల్ అండ్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఒక యువకుడి జీవితంలో ఎదురయ్యే వన్-సైడెడ్ లవ్, భావోద్వేగాల చుట్టూ ఈ కథ తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. జీవితం ముందుకు సాగుతున్నా కొన్ని జ్ఞాపకాలు, భావాలు ఎప్పటికీ చెరిగిపోవనే పాయింట్ తో ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు మేకర్స్. ఇక ఈ చిత్రంలో ప్రీతి ముకుందన్, కాయదు లోహర్ కథానాయికలుగా నటిస్తుండగా, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ ఎస్ దాదాపు 22 ఏళ్ల తర్వాత మళ్లీ నటుడిగా మెరవబోతుండటం విశేషం. అంతేకాకుండా ఈ సినిమాకు థమన్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. డాన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మితమైన ఈ చిత్రంలో ఫహద్ ఫాజిల్ ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో కనిపించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను తెలుగులో అందిస్తుండగా, జూలై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రస్తుతం విడుదలైన ఈ ట్రైలర్ యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.

# అతడు స్టార్ నటుడు అనుకోలేదు.. మహేష్ బాబు క్రేజ్‌పై కృతి సనన్ కామెంట్స్!


టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుకి ఉన్న క్రేజ్ ఎలాంటిదో బాలీవుడ్ స్టార్ బ్యూటీ కృతి సనన్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన సైకలాజికల్ థ్రిల్లర్ '1: నేనొక్కడినే' (2014) సినిమాతోనే కృతి సనన్ వెండితెరకు పరిచయమైన సంగతి తెలిసిందే. ఈ డెబ్యూ మూవీ జ్ఞాపకాలను పంచుకుంటూ, సినిమా ఒప్పుకునే సమయానికి తనకు తెలుగు సినిమాలపై గానీ, మహేష్ బాబు రేంజ్ ఏంటో గానీ పెద్దగా అవగాహన లేదని ఆమె చెప్పారు. తాను హిందీ సినిమాలు చూస్తూ పెరగడం వల్ల మొదట్లో మహేష్ బాబుని కలిసినప్పుడు ఒక నార్మల్ సీనియర్ నటుడిలా చాలా క్యాజువల్‌గా కలిశానని, ఆయనకున్న క్రేజ్ ఏంటో తనకు అప్పుడు తెలియదని అన్నారు. కానీ, ఎప్పుడైతే తాను '1: నేనొక్కడినే' షూటింగ్ సెట్స్‌లోకి అడుగుపెట్టానో, ఆ తర్వాత జరిగిన భారీ ఆడియో లాంచ్ ఈవెంట్‌ను కళ్లారా చూశానో... అప్పుడు సూపర్ స్టార్ మహేష్ బాబు రేంజ్, ఆయనకున్న స్టార్‌డమ్, అబిమానుల్లో ఉన్న విపరీతమైన క్రేజ్ ఏంటో తనకు పూర్తిగా అర్థమైందని కృతి సనన్ వివరించారు. నటనలో ఎలాంటి ముందస్తు శిక్షణ లేకపోయినా డైరెక్టర్ సుకుమార్ తనను నమ్మి ఈ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ ఇచ్చారని, షూటింగ్ లోకేషన్స్ కి వచ్చే జనాల్ని, ముఖ్యంగా థియేటర్లలో జరిగిన ఆడియో ఫంక్షన్‌కు వచ్చిన ఊహించని రద్దీని చూసి తాను షాక్ అయ్యానని ఈ బాలీవుడ్ భామ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 2014 జనవరిలో విడుదలైన ఈ సినిమా పరాజయం పాలవ్వగా.. ప్రస్తుతం బాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా దూసుకుపోతున్న కృతి సనన్, తన కెరీర్ టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో ప్రారంభం కావడం ఎప్పటికీ స్పెషల్ అని సంతోషం వ్యక్తం చేశారు.



# రూ.100 కోట్ల బడ్జెట్.. రూ.15 కోట్ల కలెక్షన్లు బాక్సాఫీస్ వద్ద కొట్టుమిట్టాడుతున్న 'నాగబంధం'.. వర్కవుట్ కాని 'సనాతన కార్డ్'!



టాలీవుడ్‌లో సనాతన ధర్మం, పురాతన ఆలయాల రహస్యాల నేపథ్యంలో తెరకెక్కిన తాజా సోషియో ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్' బాక్సాఫీస్ వద్ద తీవ్రంగా కొట్టుమిట్టాడుతోంది. సుమారు రూ. 100 కోట్ల భారీ బడ్జెట్‌తో, విరాట్ కర్ణ, నభా నటేష్, ఐశ్వర్య మీనన్ ప్రధాన పాత్రల్లో దర్శకుడు అభిషేక్ నామా రూపొందించిన ఈ పాన్-ఇండియా చిత్రం జూలై 3న విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో పూర్తిగా విఫలమైంది. ఇటీవలి కాలంలో భక్తి, సనాతన ధర్మం బ్యాక్‌డ్రాప్‌తో వచ్చిన సినిమాలు ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేకపోతున్న సంగతి తెలిసిందే. మేకర్స్ ఎంత సనాతనం కార్డు వాడిన సినిమాలో మ్యాటర్ లేకపోతే ప్రేక్షకుల ఆ వైపు కూడా చూడాట్లేదు. అయితే తాజాగా ఈ సినిమా కూడా అలాగే 'సనాతన కార్డ్'తో రాగా.. బలహీనమైన కథనం, దర్శకత్వ లోపాలు, ఎక్కువ నిడివి కారణంగా థియేటర్లలో అస్సలు వర్కవుట్ కాలేదు. సినిమాపై భారీ బడ్జెట్ పెట్టినప్పటికీ.. థియేటర్లలో మాత్రం ఈ సినిమా వసూళ్లు అత్యంత ఘోరంగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2100 స్క్రీన్లలో విడుదలైన ఈ చిత్రం, మొదటి మూడు రోజుల్లో (వీకెండ్) కలిపి ఇండియా నెట్ కలెక్షన్ల పరంగా కేవలం రూ. 9.75 కోట్లు మాత్రమే రాబట్టింది. ఇక గ్రాస్ వసూళ్లు, ఓవర్సీస్ కలెక్షన్లు అన్నీ కలిపినా మొదటి వీకెండ్ ముగిసేసరికి వరల్డ్‌వైడ్ కలెక్షన్లు రూ. 13.70 కోట్ల నుండి రూ. 15 కోట్ల లోపే పరిమితమయ్యాయి. సినిమా రన్‌టైమ్ ఎక్కువ ఉందని దాదాపు 20 నిమిషాలు తగ్గించిన కూడా ఆశించిన స్థాయిలో సినిమా లేకపోవడంతో ప్రేక్షకులు ఈ అడ్వెంచర్ రైడ్‌ను తిరస్కరిస్తున్నారు. జగపతి బాబు, అనసూయ భరద్వాజ్ వంటి భారీ తారాగణం ఉన్నప్పటికీ, బాక్సాఫీస్ వద్ద 'నాగబంధం' గట్టెక్కడం కష్టంగానే కనిపిస్తోంది.



# రవితేజ -- శ్రీ విష్ణు మల్టీస్టారర్‌కు క్రేజీ టైటిల్.. సంక్రాంతి బరిలో నవ్వుల జాతర!



టాలీవుడ్‌లో మరో ఇంట్రెస్టింగ్ మల్టీస్టారర్‌కు రంగం సిద్ధమవుతోంది. మాస్ మహారాజా రవితేజతో పాటు తన కామెడీ టైమింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శ్రీ విష్ణు తొలిసారి ఒకే సినిమాలో నటించనున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రానికి 'వీరాధి వీరులంట' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, ఈ టైటిల్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా కథ, కామెడీ టోన్‌కు తగ్గట్టుగానే ఈ టైటిల్ ఉంటుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. వీశీజఱవం ఈ చిత్రానికి హసిత్ గోలి దర్శకత్వం వహించనున్నారు. ఇప్పటికే శ్రీ విష్ణుతో 'రాజా రాజా చోర', 'స్వాగ్' వంటి చిత్రాలను తెరకెక్కించిన హసిత్ గోలి.. ఇప్పుడు రవితేజతో కలిసి మరో వినోదభరితమైన కథను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. దీంతో శ్రీ విష్ణు-హసిత్ గోలి కాంబినేషన్‌లో ఇది హ్యాట్రిక్ మూవీ కానుంది. పూర్తి స్థాయి కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొంద నున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ నిర్మాత దిల్ రాజు, ఆయన సోదరుడు శిరీష్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయని సమాచారం. షూటింగ్‌ను ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభించేలా చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. అలాగే సినిమాను 2027 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతో ప్లానింగ్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. రవితేజ ఎనర్జీ, కామెడీ టైమింగ్‌కు.. శ్రీ విష్ణు సహజమైన హాస్యం తోడైతే ఈ సినిమా వినోదానికి కొత్త నిర్వచనం ఇవ్వడం ఖాయమనే అభిప్రాయం అభిమానుల్లో వ్యక్తమవుతోంది. షూటింగ్ ప్రారంభం కాకముందే ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొనడం విశేషం. అయితే సినిమా టైటిల్, విడుదల తేదీతో పాటు నటీనటుల పూర్తి వివరాలపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అప్పటి వరకు 'వీరాధి వీరులంట' అనే టైటిల్‌తో ఈ క్రేజీ మల్టీస్టారర్ వార్తలు టాలీవుడ్‌లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,